RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 03 నవంబర్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:133

తెలంగాణాలో కాంగ్రెస్ సర్కారును గద్దె దించాలి

అమిత్‌షా









ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. అరాచకత్వాన్ని అంతం చేయాలి

కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదు..

చొరబాటుదారులను కాపాడే ర్యాలీ

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తోంది

భవిష్యత్ లోనూ తెలంగాణలో బీజేపీ గెలుస్తుంది

రాహుల్ గాంధీ ఎప్పటికీ దేశ ప్రధాని కాలేరు

ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమని హైదరాబాద్ నుంచి సవాల్ విసురుతున్నా

బిజెపి మహా పాదయాత్రలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా

హైద్రాబాద్ నవంబర్ 2:ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..

అరాచకత్వాన్ని అంతం చేయాలి.

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్?ను గద్దెదించాలి

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును గద్దె దించేందుకు సంకల్పం తీసుకోవాలి. అంటూ

తెలంగాణలో బిజెపిని గెలిపించుకోవాలి.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. అరాచకత్వాన్ని అంతం చేయాలి.. అని బిజెపి మహా పాదయాత్రలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్టీ కార్య కర్తలకు పిలుపు నిచ్చారు.

సర్దార్ పటేల్ లేకుంటే.. హైదరాబాద్ సంస్థానానికి విముక్తం అయ్యేది కాదు

కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదు.. చొరబాటుదారులను కాపాడే ర్యాలీ.

కాంగ్రెస్ 13 కోట్ల ఓట్లు రద్దయ్యాయని అబద్ధాలు ప్రచారం చేస్తోంది.

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ 13 కోట్ల ఓట్లు తొలగించారనే ఆరోపణలు చేస్తున్నరు.

వారు చెబుతున్న ఓట్లలో.. ఆరున్నర కోట్ల ఓట్లు ఇతర ప్రాంతాల్లో ఉంటున్నవారి ఓట్లు తొలగించారు

మూడు కోట్ల మంది చనిపోయినవారి ఓట్లు తొలగించారు

చనిపోయినవారి ఓట్లు తొలగించాలా? వద్దా? అని ప్రశ్నించారు.

రాహుల్, రేవంత్‌రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోం.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తోంది.

నకిలీ ఓట్లు తొలగిస్తుంటే రాహుల్?కు ఎందుకు కడుపుమంట?

కాంగ్రెస్, ఇండీ కూటమి ూ×=ని ఆపాలని చూస్తోంది.

చొరబాటుదారుల్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది

చొరబాటుదారులకు రాహుల్ ఎలా మద్దతిస్తారు?

బంగ్లాదేశ్ నుంచి వారి ఓట్లు తొలగించాలా..వద్దా..? అని ప్రశ్నించారు.

భారత్ లో చొరబడిన 3 కోట్ల మంది ఓట్లు తొలగించవద్దని రాహుల్ అంటున్నారు

ఎస్ఐఆర్ రాకముందే మేం కేంద్రంలో వరుసగా 3 సార్లు గెలిచాం

2014లో మోదీ గెలిచారు అప్పుడు ఎస్ఐఆర్ జరిగిందా?

ఎస్ఐఆర్ జరగకముందు అనేక రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి

మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ, బిహార్, బెంగాల్, అస్సాంలో గెలిచాం.

ప్రజల ఆదరణతో మోదీ గారు గెలిచారు

భవిష్యత్ లోనూ తెలంగాణలో బీజేపీ గెలుస్తుంది అని జ్యోశ్యం చెప్పారు.

రాహుల్ గాంధీ ఎప్పటికీ దేశ ప్రధాని కాలేరు.

మాక్ పార్లమెంట్?లో మాత్రమే రాహుల్ ప్రధాని అవుతారు

గెలిస్తే ప్రజలు గెలిపించినట్టు.. ఓడితే ఈవీఎంలపై నెపం వేస్తున్నారు

ఆడలేక మద్దెల ఓడు అన్నట్టుగా కాంగ్రెస్ పరిస్థితి ఉంది.

కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్ పై ఉంది.

ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమని హైదరాబాద్ నుంచి సవాల్ విసుబుతున్నానన్నారు

ఈవీఎంల ద్వారా బిజెపి గెలిస్తే.. మరి తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది?

కేరళ, తమిళనాడులో బీజేపీయేతర ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయి?

కాంగ్రెస్ పార్టీని దేశమంతా ఛీకొడుతోంది.

కాంగ్రెస్ పాలనలో కేవలం పదేళ్లలోనే రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది.

తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ఆర్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు

రాహుల్?-రేవంత్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు

దేశంలో కాంగ్రెస్ వెంటిలేటర్??పై ఉంది.

ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారు.

మోదీ పరిపాలనలో ఒక్క అవినీతి మరక లేదు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలులో విఫలమయ్యాయని విమర్శించారు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి రేవంత్ రెడ్డి వార్తా 2 లో

అటవీ – రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

జాయింట్ రీ సర్వే ద్వారా సమస్యలకు ముగింపు పలకాలి

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రెండు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఇకపై ఈ అంశంపై స్వయంగా పర్యవేక్షిస్తా.. సమస్య పరిష్కారం కాకుండా జరిలం కావడానికి వీల్లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అటవీ భూములకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య కొన్నేళ్లుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సరిహద్దు వివాదాలతో పాటు, పట్టా భూములకు సంబంధించి అటవీ శాఖతో నెలకొన్న వివాదాలను కూడా గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రెండు శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ రీ సర్వే నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలను సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులను నిర్ధారించాలన్నారు.



మిగతా 2 లో

ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలి

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నగరంలో ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో ప్రారంభించిన గ్రీన్ ట్యాంకర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని అభిప్రాయపడ్డారు. జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజాబలం

03 నవంబర్ 2026 మంగళవారం

ఓవర్ టూ హస్తిన..

ఢిల్లీలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీ నిరసనలకు తెరతీసి నగర వీధులు దద్దరిల్లేలా చేశాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సారథ్యంలోని ఇండి కూటమి పార్టీలు ఓట్ చోరీ మార్చ్ నిర్వహించాయి. మరోవైపు, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసేందుకు బీజేపీ 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల సంస్మరణార్థంగా మరో ర్యాలీకి నిర్వహించింది.కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సారథ్యంలో ఇండి కూటమి పార్టీలు ఛలో ఢిల్లీ ర్యాలీలో పాల్గొన్నాయి. రామ్‌లీలా మైదానం వరకూ నిర్వహించాయి. నారీ నగర్ బస్‌స్టాప్ నుంచి తిలక్ నగర్ వరకూ బీజేపీ ర్యాలీ నిర్వహించింది. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల కోసం ఉద్దేశించిన రోజున కాంగ్రెస్ తన పొలిటల్ ప్రోగ్రామ్ ప్రారంభించిందని బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రతిపక్షాల మార్చ్ మధ్యాహ్నం మింటో రోడ్-కాన్నాట్ ప్లేస్ ప్రాంతంలో ప్రారంభమైంది. సర్ కారణంగా ఓటర్ల జాబితాలో తలెత్తిన లోపాలను సవరించడంతో పాటు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు తాము ఉద్యమాన్ని చేపట్టినట్టు కాంగ్రెస్ ప్రకటించింది. ఎన్నికల సంఘం పనితీరుపై కూడా పలు ప్రశ్నలు సంధించింది. ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని పేర్కొంది.1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు సంఘీభావంగా పశ్చిమ ఢిల్లీలోని హరీనగర్ బస్‌స్టాప్ నుంచి తిలక్‌నగర్ మెట్రోస్టేషన్ వరకూ బీజేపీ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పార్టీలోని ఇతర పెద్దలూ పాల్గొన్నారు. సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు సంఘీభావంగా కార్యక్రమాలు జరుగుతున్న రోజే కాంగ్రెస్ మరో నిరసన కార్యక్రమానికి తెరతీయడంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.పోటాపోటీ నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. రామ్‌లీలా మైదానంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయడంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలతో నిఘా పెంచారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో పారామిలిటరీ సిబ్బంది కూడా పాలుపంచుకున్నారు.జంతర్ మంతర్ వేదికగా సాగిన కాక్రోచ్ ఉద్యమంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించగలిగారు. దానికి కారణం వారి పోరాటంలో ఉన్న స్వచ్ఛమైన ప్రజా ప్రయోజనం, బాధిత వర్గాల ప్రత్యక్ష భాగస్వామ్యం. సమస్య తీవ్రత నేరుగాలక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల భవిష్యత్తుకు సంబంధించినది కావడంతో ఆ ఆందోళనలు ప్రభుత్వానికి చుట్టుముట్టి తప్పనిసరి పరిస్థితుల్లో మంత్రి వైదొలగాల్సి వచ్చింది. అయితే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ వేదికగా చేపట్టిన ర్యాలీలతో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి దింపగలదా అన్న ప్రశ్నకు సానుకూల సమాధానం రావడం లేదు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, 13 కోట్ల అర్హుల ఓట్లను అక్రమంగా తొలగించారని కాంగ్రెస్ ఆరోపిస్తున్నప్పటికీ.. ఆ అంశాన్ని క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజల తిరుగుబాటుగా మలచడంలో పార్టీ ఘోరంగా విఫలమైంది. తమ ఓటు హక్కు నిజంగానే ప్రమాదంలో పడిందన్న భావన ప్రజల్లో బలంగా నాటుకుని ఉంటే, అది స్వచ్ఛంద ప్రజా ఉద్యమంగా మారి సీఈసీపై తీవ్రమైన నైతిక ఒత్తిడి పెరిగేది. కానీ, కాంగ్రెస్ నాయకత్వం ఈ అంశాన్ని ఒక సాంకేతిక రాజకీయ వివాదంగానే ఉంచి, సాధారణ ఓటరును చైతన్యవంతం చేయలేకపోయింది. ఫలితంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవకపోవడంతో రాహుల్ పోరాటానికి బలం రాలేదు.ప్రజల మద్దతు కొరవడటంతో.. దేశ రాజధానిలో నిర్వహిస్తున్న ర్యాలీలు, సభలు పూర్తిగా కాంగ్రెస్, ఇండియా కూటమి శ్రేణుల సమీకరణకే పరిమితమైపోతున్నాయి. ఎన్నికల సంఘం వంటి అత్యున్నత రాజ్యాంగబద్ధ వ్యవస్థపై రాజకీయ పార్టీ కార్యకర్తలతో మాత్రమే పోరాటం నడిపించినప్పుడు, అది సాధారణ ప్రజల దృష్టిలో ఎన్నికల ఓటమికి సాకులు వెతుక్కునే ఎత్తుగడ గానే కనిపిస్తుంది తప్ప నిజమైన ప్రజాస్వామ్య రక్షణ ఉద్యమంగా తోచదు. ఏ ఉద్యమమైనా వ్యవస్థలను ప్రభావితం చేయాలంటే అందులో సామాన్య పౌరుల ఆవేదన కనిపించాలి; కానీ కేవలం పార్టీ జెండాలు, నాయకుల ప్రసంగాలకే పరిమితమైన నిరసనల వల్ల కాంగ్రెస్‌కు రాజకీయంగా రావాల్సిన మైలేజీ రాకపోగా, రాజ్యాంగ వ్యవస్థలను అస్థిరపరుస్తున్నారనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ఈ పోరాటంలో సాధారణ ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాహుల్ గాంధీ పదే పదే పిలుపునిస్తున్నప్పటికీ, సమాజం నుంచి వస్తున్న స్పందన మాత్రం తీవ్ర సందేహాస్పదంగానే ఉంది. ప్రజా ఉద్యమాలకు, రాజకీయ ప్రదర్శనలకు తేడా ఉంటుందన్న ప్రాథమిక నిజాన్ని కాంగ్రెస్ నాయకత్వం విస్మరిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి రాని పక్షంలో, ఎన్ని ఢిల్లీ ర్యాలీలు నిర్వహించినా, ఎన్నిసార్లు రాంలీలా మైదాన్‌లో గళమెత్తినా సీఈసీని రాజీనామా చేయించడం , ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గించడం అసాధ్యం. ప్రజా సమస్యలను రాజకీయాలుగా కాకుండా, రాజకీయాలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో విఫలమవుతున్నంత కాలం కాంగ్రెస్ చేసే పోరాటాలు అరణ్యరోదనగానే మిగిలిపోక తప్పదు.

అటవీ – రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సమస్యలను ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతగా నెట్టివేసే ధోరణి విడనాడాలని, పరస్పర సమన్వయంతో పరిష్కార దిశగా అడుగులు వేయాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను అక్కడే పరిష్కరించాలని, ఉన్నతస్థాయి నిర్ణయాలు అవసరమైన అంశాలను వెంటనే రాష్ట్రస్థాయికి నివేదించాలన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే వాటిని మరింత జఠిలం చేసే పరిస్థితి ఉండకూడదు. ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగడం వల్ల రైతులు, భూయజమానులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వాస్తవ ఆధారాలతో సమస్యలను పరిష్కరించాలి. ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు.

ఇకపై రెవెన్యూ--అటవీ భూ సరిహద్దు వివాదాల పరిష్కార ప్రక్రియను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని మంత్రి స్పష్టం చేశారు. రెండు శాఖల మధ్య సమన్వయానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తానన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు భూమిపై హక్కులు, భద్రత కల్పించే దిశగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

లక్ష మందికి ఉచితంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ లో శిక్షణ

అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో

టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహణ

నాన్ స్టెమ్ కోర్సుల విద్యార్థులకూ ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్స్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ ఇవ్వనున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వంపై గానీ, కళాశాలలు లేదా విద్యార్థులపై గానీ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాస్క్, ఏడబ్ల్యూఎస్ మధ్య జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ తదితర ఇండస్ట్రీ ఓరియెంటెడ్ అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. ప్రత్యక్షంగా ప్రాక్టికల్స్ చేసేందుకు ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కన్సోల్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ తదితర నాన్ స్టెమ్ కోర్సుల విద్యార్థులకు కూడా ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కోర్సులో చేరిన ప్రతి విద్యార్థికి 'ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్' ద్వారా 900 కంటే ఎక్కువ డిజిటల్ కోర్సులను ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షల కోసం డిస్కౌంట్ వోచర్లను కూడా అందిస్తామన్నారు. విద్యార్థులకు సాంకేతిక నిపుణులతో ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు, హ్యాకథాన్లను నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆయా కళాశాల్లోని అధ్యాపకులకు కూడా ఏఐ, క్లౌడ్ సాంకేతికతలో ప్రపంచస్థాయి శిక్షణ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, టాస్క్ సీఈవో నితిన్ రెడ్డి , ఏడబ్ల్యూఎస్ ఇండియా అండ్ సౌత్ ఆసియా ప్రెసిడెంట్ సందీప్ దత్తా, ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ హెడ్ అభినవ్, కంట్రీ మేనేజర్(స్కిల్లింగ్ ఇ సోషల్ ఇంపాక్ట్) ప్రతిభా, ఏడబ్ల్యూఎస్ అకాడమీ టీపీఎం ఆకాంక్ష రాయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి రేవంత్ రెడ్డి

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో శాశ్వత ప్రాతిపదికన యూత్ గేమ్స్ ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. ఈ క్రీడల కోసం అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.

తెలంగాణలో నిర్వహించనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రిఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో సమీక్షించారు.

తెలంగాణ కర్రసాము క్రీడను కూడా ఆతిథ్య రాష్ట్ర కోటాలో ఖేలో ఇండియా క్రీడల్లో చేర్చే విధంగా వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

రానున్న కాలంలో ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, ప్రపంచస్థాయి క్రీడా శిక్షణను తెలంగాణ యువ క్రీడాకారులకు అందించేందుకు ఈ పోటీలను గొప్ప అవకాశంగా మలుచుకోవడం ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.

క్రీడల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ కోసం గ్రూప్-1 స్థాయి అధికారులకు ఆయా బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. పలు క్రీడలు వివిధ జిల్లాల్లో నిర్వహిస్తున్నందున వాటి పర్యవేక్షణ కోసం స్థానికంగా పనిచేస్తున్న అధికారులను నియమించాలని అన్నారు.

క్రీడాకారులకు వసతి సౌకర్యాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. యూత్ గేమ్స్ నిర్వహణ, పురోగతిపై ఇకనుంచి ప్రతి వారం సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో క్రీడా పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలలో అనవసరమైన ఆడంబరాలకు తావు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి వనరులను ఖేలో ఇండియా పోటీలకు సైతం ఉపయోగించుకోవాలని సూచించారు. క్రీడలు, క్రీడాభివృద్ధి రంగాలకు పెట్టుబడులను ఆకర్షించడం కూడా గ్లోబల్ సమ్మిట్‌లో అంతర్భాగమని, అందువల్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

ఖేలో ఇండియా క్రీడల్లో దేశవ్యాప్తంగా వేలాదిగా యువ క్రీడాకారులు పాల్గొననున్నారు. దాదాపు 2 వేల మంది కోచింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొంటారు. రాష్ట్రంలో హైదరాబాద్ సహా ఆరు నగరాల్లో మొత్తం 20 వేదికలపై 27 రకాల క్రీడా పోటీలు, ఒక డెమో పోటీ నిర్వహించనున్నారు.


ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు సత్తా చాటే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు సమావేశంలో అధికారులు వివరించారు. వివిధ క్రీడల నిర్వహణ కోసం 20 వేదికల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై తెలిపారు.

తెలంగాణ క్రీడా విధానం, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడల హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు , వాకిటి శ్రీహరి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి , సలహాదారు కె. రామకృష్ణా రావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ (స్పోర్ట్స్) ఎ. వాణీ ప్రసాద్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వీసీ, ఎండీ ఎ. సోనిబాలా దేవి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్ షా





హైద్రాబాద్ నవంబర్ 2:నగర పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాసోమవారం ఉదయం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర కిషన్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామచంద్ర రావు,తదితరులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం వద్ద ఆయనకు శాలువా కప్పి, పూలబోకే అందించి ఆత్మీయంగా సత్కరించారు.అనంతరం అక్కడి నుండి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి గుడికి చేరుకున్నారు.అక్కడ అమిత్ షా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి వేద ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలంగాణ మార్కెట్లలో ఏఐ విప్లవానికి శ్రీకారం.. దేశానికే ఆదర్శంగా డిజిటల్ మార్కెట్ యార్డుల ఏర్పాటుకు మంత్రి ఆదేశాలు

-- రైతు మార్కెట్ యార్డులో అడుగుపెట్టినప్పటి నుంచి పంట విక్రయం వరకు అంతా డిజిటల్ చేసేలా కొత్త వ్యవస్థ

--మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఏఐ టెక్నాలజీకి ప్రాధాన్యం

-- రైతులకు గిట్టుబాటు ధర, వ్యాపారంలో పూర్తి పారదర్శకతే లక్ష్యం

--దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత మార్కెట్ యార్డుల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు

-- వారం రోజుల్లో టెండర్లు పిలవాలని మంత్రి సూచన

-- కోహెడ పండ్ల మార్కెట్‌పై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

-- కోహెడ మార్కెట్ నిర్మాణంలో వేగం పెంచండి.. మార్చి నాటికి తొలి దశ పూర్తి చేయండి


--వారం రోజుల్లో టెండర్లు పిలవాలి: మంత్రి తుమ్మల

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డిజిటల్ మార్కెట్ యార్డ్ వ్యవస్థను తెలంగాణలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు సరైన ధర లభించడంతో పాటు, మార్కెట్ యార్డుల్లో క్రయవిక్రయాలు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జరిగేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.

ఈ రోజు సచివాలయంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రైతు మార్కెట్ యార్డులోకి ప్రవేశించినప్పటి నుంచి పంట విక్రయించి, చెల్లింపులు పొంది, మార్కెట్ నుంచి బయటకు వెళ్లే వరకు ప్రతి దశను ఒకే డిజిటల్ వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. రైతు వివరాల నమోదు, ప్రతి పంట లాట్‌కు ప్రత్యేక ఐడీ కేటాయింపు, డిజిటల్ బిడ్డింగ్ లేదా టెండర్ నమోదు, పంట నాణ్యత పరీక్ష (అసేయింగ్), ఆన్‌లైన్ వేలం, ధర నిర్ణయం, రైతు అంగీకారం, పంట తూకం, అమ్మకపు బిల్లుల తయారీ, మార్కెట్ ఛార్జీల లెక్కింపు, రైతులకు చెల్లింపులు, గేట్ ఎగ్జిట్ నమోదు, ఈ-రసీదులు, ఈ-పరిమట్ల జారీ వరకు అన్ని ప్రక్రియలు ఒకే వేదికపై నిర్వహించేలా వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు.

ఈ విధానంలో రైతు మార్కెట్ యార్డుకు రాగానే అతని వివరాలు నమోదు చేసి, పంటకు ప్రత్యేకమైన లాట్ ఐడీ కేటాయిస్తారు. అనంతరం పంట నాణ్యతను పరీక్షించి సంబంధిత వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తారు. వ్యాపారులు ఆన్‌లైన్‌లో లాట్ వివరాలను పరిశీలించి తమ బిడ్లను నమోదు చేస్తారు. వేలం లేదా టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత నిర్ణయించిన ధరను వ్యవస్థలో ప్రకటిస్తారు. కమిషన్ ఏజెంట్ ద్వారా రైతుకు ఓటీపీ పంపించి, రైతు ధరను నిర్ధారించిన తర్వాత తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది. పంట తూకం వేసి, నమోదైన బరువు, ఖరారైన ధర ఆధారంగా కమిషన్ ఏజెంట్ లేదా మార్కెట్ కమిటీ అమ్మకపు బిల్లును రూపొందిస్తుంది. మార్కెట్ ఛార్జీలు, రైతుకు చేసిన చెల్లింపుల వివరాలు నమోదు చేసి, అన్ని ప్రక్రియలు పూర్తయిన అనంతరం గేట్ ఎగ్జిట్ ద్వారా ఈ-రసీదులు, ఈ-పరిమట్లు జారీ చేస్తారు.

మార్కెట్ యార్డుకు వచ్చిన పంట వివరాలు, ధరల ధోరణులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల కార్యకలాపాలు, వేలం వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) రూపొందించాలని మంత్రి సూచించారు. గతంలో జరిగిన వేలం, లావాదేవీల వివరాలను భద్రపరిచి, అవసరమైనప్పుడు విశ్లేషణలు, తనిఖీల కోసం తిరిగి పొందేలా చూడాలన్నారు. వివిధ దశల్లో నమోదయ్యే సమాచారం స్వయంచాలకంగా అనుసంధానమయ్యేలా సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలిపారు.



దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న డిజిటల్ మార్కెట్ వ్యవస్థలను అధ్యయనం చేసి, వాటికంటే మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో తెలంగాణలో ఆదర్శవంతమైన వ్యవస్థను తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ అధికారుల హాజరు, బయోమెట్రిక్ అటెండెన్స్‌ను కూడా ఈ డిజిటల్ వ్యవస్థలో భాగంగా చేయాలని సూచించారు. ఐటీ శాఖతో సమన్వయం చేసుకొని, వారం రోజుల్లోగా టెండర్లు పిలిచే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

మార్కెట్ యార్డుల్లో డిజిటల్ వ్యవస్థతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, గోదాముల నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. రైతులు, వ్యాపారులకు ఉపయోగపడేలా డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లలో పంటలకు లభిస్తున్న ధరలను ప్రదర్శించాలన్నారు. అధికంగా వ్యాపార లావాదేవీలు జరిగే మార్కెట్ యార్డుల్లో తొలుత ఈ సదుపాయాలను ఏర్పాటు చేసి, క్రమంగా రాష్ట్రంలోని అన్ని మార్కెట్లకు విస్తరించాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకొని మాన్యువల్ జోక్యానికి అవకాశం లేకుండా, ప్రతి లావాదేవీకి జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ పనులు వేగవంతం చేయాలి...

కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశ పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

సచివాలయంలో కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ ప్రతినిధులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇప్పటివరకు టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ ప్రతినిధులు సూచించిన భూమి చదును సవరణలపై ముఖ్యమంత్రిగారి ఆమోదం తీసుకొని, వచ్చే వారం రోజుల్లోగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే మార్చి నాటికి మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి చేసి, మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సదుపాయాలతో కూడిన సమీకృత పండ్ల మార్కెట్‌ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టి, పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ మరియు మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీ సదస్సును తెలంగాణ ప్రగతికి, పెట్టుబడుల ఆకర్షణకు వేదికగా మలచాలి

తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని ప్రపంచానికి చాటేలా 85వ ఐఆర్‌సీ సదస్సు నిర్వహించాలి

19న ఉదయం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఘన ప్రారంభోత్సవం

'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు ప్రీ-సమ్మిట్‌గా ఐఆర్‌సీ

ప్రత్యేకంగా "తెలంగాణ పెవిలియన్" ఏర్పాటు చేయాలి.. దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలి

హ్యామ్ రోడ్లు, టిమ్స్ ఆస్పత్రుల పనులు వేగవంతం చేయాలి.. ఈ ఏడాదిలోనే ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ప్రారంభానికి సిద్ధం చేయాలి

అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సుమారు మూడున్నర గంటల పాటు రోడ్లు భవనాలు శాఖ,IRC ఏర్పాట్ల పై సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్,(సెక్రటేరియట్):రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సుమారు మూడున్నర గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి,నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంబంధించిన ప్రతి ప్రాజెక్టును అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ ప్రగతికి ప్రపంచ వేదికగా 85వ ఐఆర్‌సీ సదస్సు

ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (IRC) గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించగా, మంత్రి పలు కీలక సూచనలు చేశారు.

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సును ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, అంతర్జాతీయ డెలిగేట్లు, ఇంజనీరింగ్ రంగ నిపుణులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

తెలంగాణకు దక్కిన ఈ ప్రతిష్టాత్మక అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఐఆర్‌సీని కేవలం సాంకేతిక సదస్సుకే పరిమితం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను దేశ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే వేదికగా మలచాలని మంత్రి సూచించారు. రహదారుల అభివృద్ధి, ఆధునిక నిర్మాణ సాంకేతికత, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ సాధిస్తున్న పురోగతిని ప్రతినిధులకు వివరించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని చాటేలా ప్రత్యేక 'తెలంగాణ పెవిలియన్'

ఐఆర్‌సీ సదస్సుకు హాజరయ్యే అతిథులకు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, పర్యాటక ప్రాంతాలను పరిచయం చేసేలా హైటెక్స్ ప్రాంగణంలో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లతో పాటు ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పెట్టుబడుల అవకాశాలను కూడా ఈ పెవిలియన్‌లో ప్రదర్శించాలని సూచించారు.

నాలుగు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రతిరోజూ తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజూ కనీసం గంట పాటు తెలంగాణ కళాకారుల ప్రదర్శనలు ఉండేలా చూడాలని, అతిథులకు రాష్ట్ర ప్రత్యేకతను గుర్తు చేసేలా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జ్ఞాపికలు అందించాలని సూచించారు. సదస్సులో జరిగే ముఖ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అంతేకాకుండా, పర్యాటక శాఖ సమన్వయంతో సదస్సుకు వచ్చే అతిథులు తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని అతిథులకు పరిచయం చేసేలా పర్యటన కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు.

హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరులో విస్తృత ప్రచారం



ఐఆర్‌సీ సదస్సుపై దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర ప్రధాన ప్రజా రవాణా కేంద్రాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లోని విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్లలోనూ ఐఆర్‌సీ సదస్సుతో పాటు తెలంగాణ అభివృద్ధిని పరిచయం చేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగించుకొని సదస్సుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ప్రీ-సమ్మిట్‌గా ఐఆర్‌సీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రీ-సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

ఐఆర్‌సీకి హాజరయ్యే కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, రవాణా సదుపాయాలు, భవిష్యత్ ప్రాజెక్టులను వారికి పరిచయం చేయాలని తెలిపారు.

ఐఆర్‌సీకి వచ్చే ప్రతి ప్రతినిధికి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూల పరిస్థితులపై అవగాహన కల్పించాలని, ఈ వేదిక ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఆతిథ్యానికి ప్రతిబింబంగా ఏర్పాట్లు ఉండాలి

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, అంతర్జాతీయ ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, రవాణా, ఆహారం, భద్రత, ఆతిథ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి ఆదేశించారు.

తెలంగాణ సంస్కృతి,

సంప్రదాయాలు ఉట్టిపడేలా స్వాగత కార్యక్రమాలు నిర్వహించాలని, అతిథులకు రాష్ట్ర ఆతిథ్య ప్రత్యేకత తెలిసేలా ప్రతి ఏర్పాటును రూపొందించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఐఆర్‌సీ సదస్సు విజయవంతం కావడం కేవలం ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతో పాటు భవిష్యత్ పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన కీలకమైన అవకాశమని మంత్రి పేర్కొన్నారు. దేశ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు తెలంగాణ నుంచి మంచి అనుభూతితో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని, ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, పెట్టుబడుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

85వ IRC వేదికగా రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన పలు కీలక ప్రకటనలు ఉంటాయని..ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలక మైలు రాయిగా నిలవనుందని మంత్రి కోమటి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, స్పెషల్ సెక్రటరీ గంగాధర్, మోర్త్ (MoRTH) రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్లు లింగారెడ్డి (అడ్మిన్), బి.వి.రావు, వసంత్ నాయక్, ధర్మారెడ్డి, నర్సింగ్‌రావు, రాజేందర్, రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు,పలువురు పాల్గొన్నారు.

ఖమ్మం మహిళకు అమెరికాలో అరుదైన గౌరవం. సేవా స్ఫూర్తికి అంతర్జాతీయ గుర్తింపు..

ఓహియో బోర్డు వైస్ ప్రెసిడెంట్‌గా రాధికా రామసహాయం

పేదల కన్నీళ్లు తుడిచిన మానవత్వం.. ప్రతిభ, పట్టుదలతో

ప్రపంచ స్థాయికి ఎదిగిన తెలుగు మహిళ.

ఖమ్మం నుంచి అమెరికా వరకు..

సేవే ఆమె విజయానికి చిరునామా.



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 2:ఖమ్మం గడ్డపై జన్మించి, తన ప్రతిభతో అమెరికాలో రాష్ట్ర స్థాయి బాధ్యతలను చేపట్టడం ఒక ఘనత అయితే.. పదవులతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మరో ప్రత్యేకత. ఈ రెండింటినీ తన జీవితంలో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళ శ్రీమతి రాధికా రామసహాయం. అమెరికాలోని ఓహియో రాష్ట్ర మైనారిటీ డెవలప్‌మెంట్ ఫైనాన్సింగ్ అథ్వైజరీ బోర్డు (మ్దఫాబ్) వైస్ ప్రెసిడెంట్‌గా ఆమెకు బాధ్యతలు అప్పగించడం ఖమ్మం ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తోంది. ఓహియో గవర్నర్ మైక్ డివైన్ ఆమెను తిరిగి నియమించి ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు అందిన సమాచారం ప్రకారం, ఆమెకు 2033 వరకు కొనసాగే ఏడేళ్ల పదవీకాలం లభించింది. ఇది ఆమెపై ఉంచిన విశ్వాసానికి, ఇప్పటివరకు అందించిన సేవలకు గుర్తింపుగా నిలుస్తోంది.

పదవి ఒక గుర్తింపు.. సేవే అసలైన వ్యక్తిత్వం!

సాధారణంగా ఉన్నత పదవులు, హోదాలు వ్యక్తులకు గుర్తింపును తీసుకొస్తాయి. కానీ రాధికా రామసహాయం ప్రయాణంలో సేవాభావమే ఆమె వ్యక్తిత్వానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు సహాయం అందించడంలో కార్డు (సెంటర్ ఫర్ అవాకేనింగ్ ఉ రూరల్ డెవలప్మెంట్) స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆమె చేసిన కృషి ప్రశంసనీయం. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, సమస్యలతో సతమతమవుతున్న కుటుంబాలకు తోడ్పాటు అందించడం ద్వారా సమాజం పట్ల తనకున్న బాధ్యతను ఆమె చాటుకున్నారు.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన సమయంలో ఎంతోమంది జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. ముఖ్యంగా ఉపాధి కోల్పోయిన వలస కార్మికులు తినడానికి తిండి లేక, కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటువంటి క్లిష్ట సమయంలో కార్డు ద్వారా బాధితులకు సహాయాన్ని అందించడంలో రాధికా రామసహాయం భాగస్వామ్యం కావడం ఆమె మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఆకలితో అలమటిస్తున్నవారికి ఆహారం అందించడం, నిరాశలో ఉన్నవారికి భరోసా కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు పదవుల కంటే మానవత్వానికే ప్రాధాన్యమిచ్చే ఆమె ఆలోచనా విధానాన్ని తెలియజేస్తాయి.

కుటుంబ విలువలే విజయానికి పునాది

ఒక వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం వెనుక ప్రతిభ, కష్టపడి పనిచేసే తత్వం ఎంత ముఖ్యమో.. కుటుంబం అందించే ప్రోత్సాహం, పెద్దల ఆశీస్సులు కూడా అంతే కీలకం. రాధికా రామసహాయం ఎదుగుదల వెనుక కుటుంబ పెద్దలు వీరా రెడ్డి, శ్రీమతి సుగుణమ్మల ఆశీస్సులు, వారు అందించిన విలువలు ఆమెకు బలమైన పునాదిగా నిలిచాయి. కుటుంబ గౌరవాన్ని కాపాడుకుంటూ, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలనే స్ఫూర్తి ఆమె ప్రయాణంలో కీలక పాత్ర పోషించింది. అలాగే ఆమె తల్లిదండ్రులు రామసహాయం బుచ్చి రెడ్డి, శ్రీమతి నిర్మల అందించిన ప్రోత్సాహం, ధైర్యం, నమ్మకం ఆమెకు కొండంత బలాన్ని ఇచ్చాయి. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యంపై దృష్టి నిలిపి ముందుకు సాగాలనే తత్వం కుటుంబం నుంచి అందిన విలువలతో మరింత బలపడింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహాన్ని తన విజయానికి పునాదిగా మలుచుకున్న రాధిక.. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సామాజిక బాధ్యతకూ ప్రాధాన్యమిస్తూ తనదైన మార్గంలో ముందుకు సాగుతున్నారు.

ఖమ్మం నుంచి ఓహియో వరకు.. తెలుగు మహిళ విజయ ప్రస్థానం

ఖమ్మంలో జన్మించిన రాధికా రామసహాయం, రఘురామ్ రెడ్డిని వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలో తన జీవిత ప్రయాణాన్ని కొనసాగించారు. అక్కడ తన ప్రతిభ, కృషి, సేవాభావంతో గుర్తింపు తెచ్చుకుంటూ రాష్ట్ర స్థాయి బోర్డులో వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలను చేపట్టడం విశేషం. రెండు కుటుంబాల గౌరవాన్ని నిలబెడుతూ, తన జన్మభూమి ఖమ్మంతో అనుబంధాన్ని కొనసాగించడం ఆమె ప్రయాణానికి మరింత ప్రత్యేకతను జోడిస్తోంది. విదేశాల్లో స్థిరపడిన ఎంతోమంది భారతీయులు తమ వృత్తి, వ్యాపార రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. అయితే వ్యక్తిగత విజయాన్ని సామాజిక సేవతో మేళవించి, ఉన్నత బాధ్యతలను చేపట్టడం ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రయత్నం చేయడం ప్రత్యేకంగా నిలుస్తుంది. రాధికా రామసహాయం ప్రస్థానం ఈ కోణంలోనూ ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఆమెకు లభించిన తాజా బాధ్యత ఖమ్మం ప్రాంత ప్రజల్లో గర్వభావాన్ని కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే యువతకు ప్రేరణనిస్తోంది.

ఏడేళ్ల బాధ్యత.. మరింత సేవకు అవకాశం

2033 వరకు కొనసాగే ఏడేళ్ల పదవీకాలం రాధికా రామసహాయానికి మరో ముఖ్యమైన మైలురాయి. మైనారిటీ వర్గాల అభివృద్ధి, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన అంశాల్లో పనిచేసే ఈ బోర్డులో వైస్ ప్రెసిడెంట్‌గా ఆమెకు లభించిన బాధ్యత.. తన అనుభవాన్ని, ఆలోచనలను విస్తృత స్థాయిలో ఉపయోగించుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ పదవిలో ఆమె అందించే సేవలు మరింత మందికి ఉపయోగపడాలని ఖమ్మం ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఒక ఉన్నత పదవి సాధించడం విజయానికి కొలమానం కావచ్చు. కానీ ఆ విజయాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవడమే వ్యక్తిత్వానికి అసలైన గుర్తింపు. రాధికా ప్రయాణంలో కనిపించే కుటుంబ విలువలు, కృషి, పట్టుదల, సేవాభావం ఈ విషయాన్ని గుర్తుచేస్తాయి.

యువతకు స్ఫూర్తి.. మహిళా సాధికారతకు ప్రతీక

నేటి యువతకు రాధికా రామసహాయం ప్రయాణం ఒక సందేశాన్ని ఇస్తోంది. పుట్టిన ప్రాంతం చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం ప్రపంచ స్థాయిలో ఉండవచ్చు. అవకాశాలను అందిపుచ్చుకోవాలనే తపన, నిరంతర కృషి, కుటుంబం అందించే ప్రోత్సాహం, సమాజం పట్ల బాధ్యత ఉంటే ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. మహిళలు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి భౌగోళిక హద్దులు అడ్డంకులు కావని ఆమె ప్రస్థానం చాటుతోంది. అంతేకాదు, విజయాన్ని కేవలం వ్యక్తిగత హోదాతో కొలవకుండా.. మన ఎదుగుదల ఇతరులకు ఎంతవరకు ఉపయోగపడిందనే కోణంలోనూ చూడాలనే సందేశాన్ని ఆమె సేవలు అందిస్తున్నాయి. గ్రామీణ కుటుంబాలకు అండగా నిలవడం నుంచి అంతర్జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం వరకు సాగిన ఆమె ప్రయాణం, పట్టుదలకు మానవత్వం తోడైతే విజయానికి మరింత అర్థం చేకూరుతుందని తెలియజేస్తోంది.

ఖమ్మం మట్టిలో పుట్టి, అమెరికాలో ఉన్నత బాధ్యతను చేపట్టి, సేవాభావంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న రాధికా రామసహాయం.. కుటుంబానికి గౌరవం, జన్మభూమికి గర్వకారణం, యువతకు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలుస్తున్నారు. ఆమె విజయ ప్రస్థానం మరెందరికో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సమాజానికి ఉపయోగపడేలా తమ ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రేరణ కలిగించాలని ఆకాంక్షిద్దాం.

భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనంపై దశరథ్ నాయక్ తీవ్రఖండన.



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 2:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దిష్టి బొమ్మ దహనం చేసిన సిపిఎం నాయకుల చర్యలను ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ధర్మసోత్ దశరథ్ నాయక్ తీవ్రంగా ఖండించారు.దశరథ్ నాయక్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ, ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి అవమానకరమైన చర్యలకు పాల్పడడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాలని సూచించారు. అదేవిధంగా హత్యా రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని న్యాయ నిర్ణయాలు నిర్వహించే అర్హత సిపిఎం నాయకులు లేదని

అది పోలీస్ శాఖ వారు న్యాయశాఖ వారు చూసుకుంటారని తెలియజేసినారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు.వారిపై ఇలాంటి చర్యలు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తపరిచేలా తప్ప, వ్యక్తిగత అవమానాలకు దిగడం సమంజసం కాదని దశరద్ నాయక్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలి... ప్రజా ప్రతినిధుల పట్ల మర్యాదగా గౌరవంతో వ్యవహరించాలి ఖమ్మం జిల్లా నాయకులు దశరథ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

బస్సులు పెంచండి మహాప్రభో అంటున్న ప్రయాణికులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02 ఏటూరు నాగారం ములుగు జిల్లా లోని పర్యాటక ప్రాంతం వ్యాపార ప్రాంతం అన్ని రాష్ట్రాలను కలిపే ప్రాంతమైన. ఏటూరు నాగరం మండల కేంద్రంలో ఉన్న ఆరు మండలాలు నాలుగు రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు ఏటూరు నాగారంలో ఉన్న బస్టాండ్ పెద్ద దిక్కుగా మారింది చతిస్గడ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మరియు వాజేడు వెంకటాపురం మంగపేట తాడ్వాయి కన్నయ్య గూడెం ఏటూరునాగారం ఆయా మండలాలకు చెందిన ప్రాంతాలలో నుంచి ప్రయాణికులు పెద్ద ఎత్తున హనుమకొండకు హైదరాబాదుకు వెళ్లే ప్రయాణికులు ప్రతిరోజు వందల మందిని ఏటూరునాగారం బస్టాండ్లో చూస్తూ ఉన్నాం కానీ ఇప్పటికీ హన్మకొండ టు హైదరాబాద్ కు వెళ్లే బస్సులు లేక నానా ఇబ్బందులు పడుతూ కొన్ని గంటల తరబడి పిల్ల పాపలను పట్టుకుని ఉండవలసిన పరిస్థితి కనబడుతుంది ఏటూరు నాగారంలో డిపో ఏర్పాటు కాకపోవడం మరల బస్సులను ఎక్కువ మొత్తంలో పెంచక పోవడం ప్రయాణికులకు పెద్ద తంటా గా మారింది దీనితో ప్రైవేట్ బస్సు ఆశ్రయించి ప్రమాదాలు కొనిదించుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుంది ఇప్పటికైనా ఆయా రాష్ట్రాలకు ఆయా మండలాలకు చెందిన ప్రయాణికులకు మరిన్ని బస్సులను పెంచి ప్రయాణికులను ఆదుకోవాలని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మంత్రి సీతక్క గారు చొరవ తీసుకొని మరిన్ని బస్సులను పెంచి ప్రయాణికులకు బస్సుల సదుపాయం కల్పించాలని కోరుకుంటున్నారు

హాస్పటల్లో పనిచేసిన మహిళ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనం ఇప్పించిన.. రవి సింగ్



కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 02: కూకట్ పల్లి నియోజకవర్గం లోని హౌసింగ్ బోర్డ్ లో విశిష్ట హాస్పిటల్ లో గత ఏడు నెలలుగా పని చేసిన వేతనం కోసం మహిళా కార్మికులు ఎంతో ఇబ్బందులు పడ్డారు విశిష్ట హాస్పటల్ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ మహిళా కార్మికులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న వేతనం నాలుగు 4,లక్షల 19000 ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో ఎవరైతే మనకు కార్మికుల పట్ల న్యాయం జరుగుతుందని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని, అతని కార్యాలయం వద్దకు వెళ్లి ఆ మహిళ కార్మికులకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన రవి విశిష్ట హాస్పటల్ యజమాన్యం తో మాట్లాడి మహిళా కార్మికులు మొత్తం ఒక్కొక్కరికి రావాల్సిన వేతనం, జితేంద్ర ప్రసాద్ 60,000, వీరస్వామి 90,000, సాకేత్ 13000, శ్రావ్య 17000, సమత 15000, మనుష 8000, సుకన్య 40,000, నాగరాణి 55000, రేవతి 16000, జ్యోతి 18000, భాగ్యలక్ష్మి 17000, ఝాన్సీ 70,000, వేల రూపాయలు మొత్తం 4 లక్షల19000/– వేల రూపాయలు మొత్తం 12 మంది మహిళ కార్మికులకు చెక్కు రూపంలో అందజేయడం జరిగింది.మహిళా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల కష్టజీతం ఇప్పించడంతో సహాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తుప్పు పట్టి పోతున్న చేతిపంపు పట్టించుకుని ఇరిగేషన్ అధికారులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02. ఏటూరు. నాగారం మండల కేంద్రంలోని తుపాకులగూడెం వెళ్లే దారిలో ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న రోడ్డుపై బాటసారులకు దాహార్తి తీర్చడానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన చేతి పంపులు తుప్పు పట్టి పోతున్నాయి వేసవికాలంలో రోడ్డుపై వెళ్లే బాటసారులకు దాహం తీర్చే విధంగా రోడ్డుకు ఇరువైపులా చేతి పంపులు ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఆ చేతి పంపులు పనిచేయకపోవడంతో వినియోగంలో లేక తుప్పు పట్టిపోతున్నాయి పలుమార్లు వార్త పత్రికలో వచ్చిన స్పందించకపోవడం పై అధికారుల దృష్టి ఎలా ఉందో అర్థమవుతుంది ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకొని వెంటనే చేతి పంపులను రిపేరు చేసి బాటసారులకు వినియోగంలో ఉంచే విధంగా చూడాలని బాటసారులు కోరుకుంటున్నారు

ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ఘనంగా జన్మదిన వేడుకలు



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 2 జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలను సలీం పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సలీం పాషా మాట్లాడుతూ బల్మూరు వెంకట్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ పదవుల శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, విజయకుమార్, రంజిత్ రెడ్డి, సుమన్, సదానందం, ప్రభుదాస్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బల్మూరు వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ఘనంగా జన్మదిన వేడుకలు

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 2 జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలను సలీం పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సలీం పాషా మాట్లాడుతూ బల్మూరు వెంకట్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ పదవుల శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, విజయకుమార్, రంజిత్ రెడ్డి, సుమన్, సదానందం, ప్రభుదాస్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బల్మూరు వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలి..
ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి.

నియమ నిబంధనలకు విరుద్ధంగా బియ్యం విక్రయిస్తే చర్యలు.
వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లులు అందించాలి.
జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేని.



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02 ములుగుములుగు జిల్లాలో వ్యాపారులకు సూచనలు రైస్‌మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు బియ్యం ధరల పట్టికను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బస్తా విక్రయించే బియ్యానికి కిలోకు గరిష్ఠ రిటైల్ ధరలు బీపీటీ/కేఎన్ఎం రకానికి రూ.66, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనాకు రూ.74, హెచ్ఎంటీ/జేఎస్ఆర్ రకానికి రూ.79గా పేర్కొన్నారు. ఆయా రకాల బియ్యాన్ని నిర్ణయించిన ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు.

వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేయడం, తూకంలో తేడాలు చూపడం, నాణ్యతకు విరుద్ధంగా బియ్యం విక్రయించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలుకు వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు అందించాలని వ్యాపారులకు సూచించారు.

వినియోగదారులు బియ్యం కొనుగోలు సమయంలో ధర, తూకం, నాణ్యతను పరిశీలించి బిల్లు తీసుకోవాలని కోరారు. అధిక ధరలకు విక్రయించినా, ఇతర అక్రమాలను గుర్తించినా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

కబడ్డీ పోటీలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి కి ఎంపికైనా ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు

అభినందనలు తెలియజేసిన డైరెక్టర్ దాసరి నాగేశ్వర్ ప్రిన్సిపల్ డాల్ఫిన్ లివర్

అందోల్ నియోజకవర్గం ప్రతినిది నవంబర్ 02, (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా :జోగిపేట పట్టణంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్






ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి పోటీల్లో జోగిపేట కి చెందిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు దైవీక్, శ్రీశాంత్, దిక్షిత్, లు కబడ్డీ ఆటలో లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయికి ఎంపిక అవడం జరిగింది. అలాగే వాలీబాల్ పోటీలో అందోల్ జట్టు ద్వితీయ స్థానం పొందింది. ఈ జట్టు లో విజ్ఞాశ్రీ, నిహారిక, లు విద్యార్థులు పాల్గొనడం జరిగింది,ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయికి ఎంపికైనా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నాగేశ్వర్ దాసరి, ప్రిన్సిపాల్ డాలిఫిన్ లివర్, పిఈటి లు నర్సిములు, భానుతేజ,మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

హైలో ఓపెన్ 2026 విజేతగా పీవీ సింధు..

అభినందించిన నారా లోకేశ్
హైలో ఓపెన్ 2026 టైటిల్ గెలుచుకున్న పీవీ సింధు
ఈ సీజన్‌లో సింధుకు ఇది
రెండో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్
ఇది ఏపీకి, దేశానికి గర్వకారణమన్న లోకేశ్
సింధు ప్రయాణం యువ అథ్లెట్లకు స్ఫూర్తిదాయకమని వెల్లడి

విజయవాడ, భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై తన సత్తా చాటారు. ప్రతిష్ఠాత్మక హైలో ఓపెన్-2026 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆమె విజేతగా నిలిచారు. ఈ గెలుపుతో ఈ సీజన్‌లో తన రెండో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్‌ను సింధు తన ఖాతాలో వేసుకుంది. ఈ అద్భుత విజయం సాధించిన సింధుపై ప్రస్తుతం అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. "రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, ప్రపంచ ఛాంపియన్ అయిన పీవీ సింధు హైలో ఓపెన్-2026 టైటిల్ గెలవడం చాలా సంతోషంగా ఉంది" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విజయం ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశానికి గర్వకారణమని లోకేశ్ కొనియాడారు. భవిష్యత్ తరాల అథ్లెట్లకు సింధు స్ఫూర్తిదాయక ప్రయాణం ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. సింధు సాధించిన ఈ ఘనతపై క్రీడాభిమానులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



ప్రకాష్ రాజ్ కు అవకాశాలు తక్కువ

బెంగళూరు, నవంబర్ 2, (న్యూస్ పల్స్)దశాబ్దాలుగా వర్సటైల్ నటుడిగా భారతీయ సినిమాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రకాష్ రాజ్, ఈమధ్య కాలంలో తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా తనకు చిత్ర పరిశ్రమలో అవకాశాలు తగ్గడానికి రాజకీయాలు మాట్లాడటమే కారణమంటూ ఆయన భార్య పోనీ వర్మతో మిడియా ఇంటర్యూల్లో చెప్పిస్తున్నారు.ప్రకాష్ రాజ్ ఈనాటి నుంచి కాదు, కొన్నేళ్లుగా బహిరంగంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అంతటి తీవ్రమైన రాజకీయ అభిప్రాయాలు వ్యక్తం చేసిన కాలంలోనూ ఆయనను ఇండస్ట్రీ ఆదరించింది, వరుస అవకాశాలు ఇచ్చింది.మరి ఇప్పుడు అవకాశాల గ్రాఫ్ కాస్త తగ్గేసరికి రాజకీయాల వల్లే తనను తొక్కేస్తున్నారంటూ నెపం నెట్టేయడం ఎక్కడి న్యాయమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ఒక నటుడు రాజకీయాల్లోకి వచ్చినంత మాత్రాన సినీ పరిశ్రమ వారిని దూరం పెడుతుందనుకోవడం పూర్తిగా అపోహే. చలనచిత్ర చరిత్రను పరిశీలిస్తే ఎన్టీఆర్, ఎంజీఆర్, కమల్ హాసన్, పవన్ కళ్యాణ్ వరకు ఎంతో మంది నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తూనే సినిమాల్లోనూ రికార్డు విజయాలు సాధించారు. రాజకీయ అభిప్రాయాలు ఉన్న ప్రతి నటుడికి ఇండస్ట్రీ ఎప్పుడూ రెడ్ కార్పెట్ పరచి నెత్తిన పెట్టుకోవాలని కోరుకోవడం కూడా సమంజసం కాదు. వయసు రీత్యా పాత్రల ఎంపిక మారడం, నూతన నటీనటుల రాక, ప్రేక్షకుల అభిరుచుల్లో మార్పుల వల్ల ఎంతో మంది దిగ్గజ నటులకు అవకాశాల తీవ్రత తగ్గుతుంటుంది. కానీ దానికి తమ సొంత రాజకీయ ఎజెండాను జోడించి సానుభూతి పొందే యత్నం చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న వస్తోంది.ఇక రాజకీయంగా పవన్ కళ్యాణ్‌పై నిత్యం ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించే ప్రకాష్ రాజ్, వ్యక్తిగత ప్రాధాన్యతలకు పవన్ కళ్యాణ్ ఇచ్చే గౌరవాన్ని విస్మరిస్తున్నారు. సిద్ధాంత పరంగా విభేదాలు ఉన్నప్పటికీ, ప్రకాష్ రాజ్‌లోని నటుడిని గౌరవిస్తూ పవన్ కళ్యాణ్ తన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ఓజీ లో ఆయనకు కీలక పాత్ర ఇచ్చారు. రాజకీయాలు వేరు, వృత్తి వేరు అనే ఉదారతను పవన్ కళ్యాణ్ నిరూపించినప్పటికీ.. వార్తల్లో నిలిచేందుకో మళ్లీ పవన్ పైనే నిందలు వేయడం ప్రకాష్ రాజ్ ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా కనిపిస్తోంది.సినీ పరిశ్రమ అనేది కేవలం సృజనాత్మకత, వ్యాపార సూత్రాల ఆధారంగా నడుస్తుంది తప్ప, కేవలం ఒకరి రాజకీయ అభిప్రాయాల ఆధారంగా అవకాశాలను నిలిపివేసేంత చిన్న మనస్తత్వంతో ఉండదు. తనకున్న నటన ప్రతిభతో ఎన్నో అద్భుతమైన పాత్రలను పండించిన ప్రకాష్ రాజ్, స్వీయ విశ్లేషణ చేసుకోకుండా రాజకీయ బాధితుడిని అని కలరింగ్ ఇచ్చుకోవడం ఆయన స్థాయికి తగదని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఒక ఆర్టిస్టుగా ప్రజాదరణ పొందడం వేరు, రాజకీయ లబ్ధి కోసం ఇండస్ట్రీపై బురద చల్లడం వేరనే విషయాన్ని ప్రేక్షకులు కూడా గమనిస్తూనే ఉన్నారు.

సోషల్ మీడియాలో జెన్ జీ బాబా...

లక్నో, నవంబర్ 2, ఆధ్యాత్మిక గురువులు తమ ప్రవచనాలు, బోధనల ద్వారా గుర్తింపు పొందుతుంటారు. అయితే బృందావన్‌కు చెందిన ఓ గురువు తన యంగ్ లుక్స్‌తో సోషల్ మీడియా స్టార్‌గా మారిపోయారు. ఆయనకు వచ్చిన 'జెన్ జీ బాబా' పేరు నెట్టింట ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. యవ్వనంగా కనిపించే రూపం, స్టైలిష్ లుక్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.సోషల్ మీడియా పుణ్యమా అని రోజుకో కొత్త వ్యక్తి వెలుగులోకి వస్తున్నారు. కొందరు తమ టాలెంట్‌తో గుర్తింపు తెచ్చుకుంటే.. మరికొందరు ప్రత్యేక వ్యక్తిత్వంతో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా బృందావన్‌కు చెందిన శ్రీ శాశ్వత్ ఆచార్య ఆధ్యాత్మిక గురువుగా గుర్తింపు పొందారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'యంగ్ భాగవత కథా వాచక్'గా పరిచయం చేసుకున్నారు. బృందావన్‌లోని శ్రీధామ్ గోదా విహార్ మందిర్‌కు పీఠాధీశ్వరుడిగా వ్యవహరిస్తున్నారు. భాగవత కథలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పడం ఆయన వృత్తి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటుంటారు.తన సోషల్ మీడియా ఖాతాల్లో ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎప్పటికప్పుడు పోస్ట్ చేస్తుండటంతో ఫాలోవర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. అతని యూట్యూబ్ ఛానల్‌లో ఆధ్యాత్మిక ప్రవచనాలు, వివిధ కోర్సులకు సంబంధించిన వీడియోలు అందుబాటులో ఉన్నాయి.సాధారణంగా ఆధ్యాత్మిక గురువులు ప్రవచనాలు, బోధనల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందుతుంటారు. కానీ శాశ్వత్ ఆచార్య విషయంలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. యవ్వనంగా కనిపించే రూపం, స్టైలిష్ లుక్స్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆయన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు సరదాగా 'జెన్ జీ బాబా' అని పిలవడం ప్రారంభించారు. దీంతో ఆయన పోస్టుల కింద కామెంట్ల వర్షం కురుస్తోంది.శాశ్వత్ ఆచార్య ఫొటోలు, వీడియోలు చూసిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఆయనను చూసిన తర్వాత తమకు కూడా ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతోందంటూ కొందరు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. చర్మ సౌందర్యం రహస్యమేంటని సరదాగా ప్రశ్నిస్తున్నారు. ఆశీర్వాదాల కోసం వస్తూ ఆకర్షణకు అభిమానులుగా మారిపోతున్నారని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే యువ గురువు యంగ్ లుక్స్‌తో సోషల్ మీడియా స్టార్‌గా మారిపోయారు. ఆయనకు వచ్చిన 'జెన్ జీ బాబా' పేరు ఇప్పుడు నెట్టింట ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

పులివెందుల పులి అన్నారు.. ఓటేయకుండా వెళ్లారు: జగన్‌పై అచ్చెన్న విమర్శలు

పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు.

కేబుల్ బ్రిడ్జిపై మరో విషాదం..

దుర్గం చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

దుర్గం చెరువులో దూకి యువకుడు ఆత్మహత్యమృతుడిని నల్లగండ్లకు చెందిన సాయి మహేశ్వర్‌గా గుర్తింపు

కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడిన యువకుడు

ఆర్థిక సమస్యల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల అనుమానం

హైదరాబాద్ హైదరాబాద్‌లోని దుర్గం చెరువులో విషాదం చోటుచేసుకుంది. మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి పైనుంచి చెరువులో దూకి 29 ఏళ్ల యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడిని నల్లగండ్లలోని మిారో అపార్ట్‌మెంట్స్‌లో నివసించే సాయి మహేశ్వర్‌గా పోలీసులు గుర్తించారు. సాయి మహేశ్వర్ శనివారం మధ్యాహ్నం



సమయంలో కేబుల్ బ్రిడ్జిపై నుంచి దుర్గం చెరువులోకి దూకేశాడు. సమాచారం అందుకున్న వెంటనే మాదాపూర్ పోలీసులు, డీఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. అనంతరం అతని మృతదేహాన్ని వెలికితీశాయి. పోలీసుల వివరాల ప్రకారం.. సాయి మహేశ్వర్ గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. ఆ తర్వాత ఉద్యోగం మానేసి కొంతకాలం మొబైల్ షాపు నడిపాడు. ప్రస్తుతం అతను ఖాళీగా ఉంటున్నట్లు తెలిసింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలపై విచారణ జరుపుతున్నారు.

అమ్మే అంబులెన్స్.. భుజాలపై ఏడు కిలోమీటర్లు

విజయనగరం అనారోగ్యంతో బాధపడుతున్న 12 ఏళ్ల తన కూతుర్ని భుజాలపై ఎత్తుకొని ఏడు కిలోమీటర్లు నడిచి ఆసుపత్రికి చూపించి తిరిగి మళ్ళీ ఇంటికి చేర్చిన ఓ కన్నతల్లి మాతృ ప్రేమ అందరిని కదిలించింది. శృంగవరపుకోట మండలం దార పర్తి కి చెందిన సుంకరమ్మ కుమార్తె జన్ని జ్వరంతో మూడు రోజులుగా బాధపడుతుంది. గ్రామంలో వైద్య సదుపాయం అందుబాటులో లేకపోవడంతో గ్రామం నుంచి ఏడు కిలోమీటర్లు నడిచి ఎస్ కోట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూపించి తిరిగి మళ్ళీ తన గ్రామానికి చేరుకుంది. గ్రామానికి సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్న గిరిజనుల కష్టాలకు ఈ ఘటన సాక్షిభూతంగా నిలిచింది. కలెక్టర్ దీనిపై స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ కసరత్తు..

రేసులో ఉన్నది వీరే!

హైదరాబాద్, నవంబర్ 2, తెలంగాణలో నవంబర్ 14తో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హర్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

ఆంధ్రప్రదేశ్‌లో రూ. 2,254 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ హైవే..



ఆంధ్రప్రదేశ్ ఏపీలో మరో నేషనల్ హైవే విస్తరణకడప టు రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవేతిరుపతికి త్వరగా వెళ్లొచ్చుఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, రోడ్లపై కేంద్రం ఫోకస్ పెట్టింది.. కేంద్రం సహకారంతో హైవే విస్తరణ ప్రాజెక్టుల్ని చేపట్టారు. కడప టు చెన్నై హైవేలో కొన్నేళ్లుగా వాహనాల రద్దీ పెరిగింది. రైల్వేకోడూరు నుంచి రేణిగుంట వరకు దాదాపు 50 కిలోమీటర్ల రోడ్డు దెబ్బతింది. శేషాచలం అడవి, ప్రమాదకర మలుపులు ఉండటంతో ప్రమాదాలు జరిగేవి. అందుకే కడప టు చెన్నై హైవేను రెండు వరసలు నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని ఐదేళ్ల క్రితం నిర్ణయించింది. అయితే పనులు మాత్రం ప్రారంభంకాలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఎన్‌హెచ్-716లో కడప- రేణిగుంట సెక్షన్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా నిర్మిస్తున్నారు. మొత్తం122 కిలోమీటర్లకు గాను అంచనా వ్యయం రూ. 2,254 కోట్లుగా ఉంది.కేంద్రం నేషనల్ హైవే 716కి అనుసంధానంగా కడప నుంచి రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవేకి ప్లాన్ చేసింది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ తగ్గించొచ్చని భావించారు. కడప, భాకరాపేట, ఒంటిమిట్ట, రాజంపేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, మామండూరు మీదుగా రేణిగుంట వరకు నాలుగు లైన్లుగా హైవేను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ రోడ్డులో కడప నుంచి రేణిగుంట వెళ్లేందుకు నాలుగు గంటల సమయం పడుతోంది. ఈ హైవే విస్తరణ పూర్తయితే కేవలం రెండు గంటల్లో వెళ్లొచ్చంటున్నారు. అలాగే వాహనాల రద్దీ తగ్గి ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. అలాగే ప్రజా రవాణాతో పాటుగా వ్యవసాయ, వాణిజ్య రంగాలకు ఉపయోగంగా ఉంటుందంటున్నరు.2021లోనే కేంద్రం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. 2024 వరకు అసలు పనులు ప్రారంభించలేదు. కేంద్రంతో సంప్రదింపులు జరపకపోవడంతో పాటుగా అటవీశాఖ అనుమతులు రావడంలేదన్న కారణాలతో పనులు పక్కన పెట్టారు. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 అక్టోబరులో పనులు ప్రారంభించారు.. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలన్న టార్గెట్ పెట్టుకున్నారు. అటవీ శాఖ అనుమతులతో పాటుగా నిధుల విడుదల, భూసేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేశారు. ప్రస్తుతం కడప జిల్లాలో పనులు స్పీడ్ అందుకున్నాయి. అలాగే రైల్వేకోడూరు నుంచి రేణిగుంట వరకు అటవీ భూమిలో చెట్ల తొలగింపు కొనసాగుతోంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే తిరుపతి, చెన్నై వెళ్లేవారికి కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. కడప నుంచి రేణిగుంటకు.. అక్కడి నుంచి తిరుపతికి రెండున్నర గంటల్లోనే వెళ్లొచ్చన్నారు. మొత్తానికి 2027 నాటికి ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల్ని పూర్తి చే?యలనే లక్ష్యంతో పనుల్ని మరింత వేగవంతం చేశారు.

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్, నవంబర్ 2, హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశాగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో డెవలపర్లు రీ-డెవలప్మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది.

పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల కుటుంబాలు తమ నివాసాలను నూతన జీవనశైలికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఇన్నాళ్లూ సెంట్రల్ హైదరాబాద్‌లో లగ్జరీ అపార్ట్‌మెంట్లు లేక ఐటీ కారిడార్ వైపు వెళ్లిన వారు, ఇప్పుడు కోర్ సిటీలోనే అందుబాటులోకి వస్తున్న ఆధునిక ప్రాజెక్టులను ఎంచుకుంటున్నారు. కొరత, ప్రీమియం లొకేషన్ కారణంగా సెంట్రల్ హైదరాబాద్‌లో వస్తున్న ప్రాజెక్టులలో ప్లాట్ల, ప్రారంభ ధర రూ.1 కోటికి పైనే పలుకుతోందని రియల్టర్లు పేర్కొంటున్నారు.

జూబ్లీహిల్స్, తార్నాక..

మితిమీరుతున్న సౌండ్ పొల్యూషన్

హైదరాబాద్, నవంబర్ 2, హైదరాబాద్ నగరంలో శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. నివాస ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, చివరకు నిశ్శబ్ద ప్రాంతాలుగా ప్రకటించిన జోన్లలోనూ అనుమతించిన పరిమితులకు మించి శబ్దాలు నమోదవు తున్నాయి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి 2026 జనవరి నుంచి జులై వరకు సేకరించిన గణాంకాలు ఈ పరిస్థితిని వెల్లడిస్తున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో పగలు, రాత్రి వేళల్లోనూ శబ్ద స్థాయిలు నిర్దేశిత ప్రమాణాలను దాటుతున్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, తార్నాకలోని నివాస ప్రాంతాల్లో పర్యవేక్షణ జరిగిన కాలమంతా అనుమతించిన స్థాయికి మించి శబ్ద కాలుష్యం నమోదైంది. వాణిజ్య ప్రాంతమైన జేఎన్‌టీయూలోనూ ఇదే పరిస్థితి కొనసాగగా.. అబిడ్స్‌లో పలు నెలలపాటు రాత్రి వేళల్లో పరిమితులు ఉల్లంఘించినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.నగరంలో శబ్ద కాలుష్యానికి వాహనాల రాకపోకలు, అనవసర హారన్ల మోత ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. అధిక శబ్దంతో మోగించే డీజేలు, నిర్మాణ పనులు, ఫంక్షన్ హాళ్లలో జరిగే కార్యక్రమాలు కూడా సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. రోడ్డు భద్రత కార్యకర్త అరుణ్ బతులా తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక చవితికి ముందు ఆయన ట్రాఫిక్ పోలీసులతో కలిసి సచివాలయం సమీపంలోని తెలంగాణ తల్లి కూడలిలో గంటపాటు శబ్ద స్థాయిలను పరిశీలించారు. ఆ సమయంలో 82 నుంచి 110 డెసిబెల్స్ వరకు శబ్దం నమోదైంది. నిరంతరం వినిపించే హారన్లను ఎలా భరిస్తున్నారని అక్కడి సిబ్బందిని అడిగితే, ఆ శబ్దాలకు అలవాటు పడిపోయామని కొందరు చెప్పినట్లు ఆయన వివరించారు. మరికొందరు నిద్రలోనూ హారన్ల శబ్దాలు వినిపిస్తున్నాయని చెప్పడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అనవసరంగా హారన్లు మోగించకుండా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ తెలిపారు. హెచ్‌సీఎస్‌సీ వాలంటీర్ల సహకారంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదనపు మల్టీ హారన్లు అమర్చిన వాహనాలపై క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు, హారన్లే శబ్ద కాలుష్యానికి ప్రధాన కారణమని, శివారు ప్రాంతాల్లో నిర్మాణ పనుల వల్ల శబ్దం ఎక్కువగా ఉంటోందని వివరించారు.నిశ్శబ్ద ప్రాంతాలుగా ప్రకటించిన చోట్ల కూడా పరిస్థితి మెరుగ్గా లేదు. జూ పార్కులో పగటి వేళల్లో అనుమతించిన శబ్ద పరిమితి 50 డెసిబెల్స్ కాగా.. జనవరిలో 56.6 డెసిబెల్స్‌గా నమోదైన స్థాయి జులై నాటికి 61.5 డెసిబెల్స్‌కు చేరింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లోనూ శబ్ద స్థాయిలు సుమారు 70 డెసిబెల్స్‌గా ఉండగా.. జులైలో 71.3 డెసిబెల్స్‌కు చేరాయి. రోడ్డు రవాణా వల్లే మొత్తం శబ్ద కాలుష్యంలో సుమారు 60 నుంచి 70 శాతం వాటా ఉంటుందని రోడ్డు భద్రత నిపుణుడు లోకేంద్ర సింగ్ తెలిపారు. గతంలో అనుమతించిన స్థాయికి మించి శబ్దం చేసే వాహనాలను గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు అకౌస్టిక్ కెమెరాల ప్రయోగం చేపట్టారని, వాటి ద్వారా శబ్ద తీవ్రతను కొలిచి నిబంధనలు ఉల్లంఘించినవాహనాలకు ఈ-చలానాలు జారీ చేసే అవకాశం ఉండేదని వివరించారు. అయితే ఆ ప్రయత్నం ముందుకు సాగలే దన్నారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలు, నిరంతర తనిఖీలు, ఉల్లంఘనలపై కఠిన చర్యలుఅవసరమనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కేంద్రాలు ఖరారు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

ఐదు రెవెన్యూ డివిజన్లలో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు



కడప,నవంబర్ 2 జిల్లాలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, సాకన్, బి.మట్టం, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులాన్ని కేంద్రంగా ఖరారు చేసినట్లు తెలిపారు.జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కేంద్రంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కేటాయించినట్లు వెల్లడించారు.పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల,వేముల, వేంపల్లె మండలాలకు పులివెందులలోని జెడ్పీహెచ్ఎస్,రామనప్ప సత్రం, అన్నకాలమగుడు పాఠశాలను కేంద్రంగా ఖరారు చేసినట్లు తెలిపారు.రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందలూరు, రాజంపేట,టి.సుండుపల్లి, వీరబల్లి మండలాలకు రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్రంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఖరారు చేసిన కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో బారికేడ్లు, ఇతర భద్రతా ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు నిబంధనల ప్రకారం పర్యవేక్షించాలని సూచించినట్లు పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించి నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎన్ పోర్స మెంట్ దాడుల్లో హోటల్స్.....

హైదరాబాద్, నవంబర్ 2, భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది.అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన చిమ్నీలు, చితికిపోయిన ఫ్లోరింగ్ నడుమ.. సిబ్బంది కనీసం ఆప్రాన్లు, హెయిర్‌నెట్స్ కూడా ధరించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నారు.లైసెన్సులు రద్దయిన 14 రెస్టారెంట్లలో శాలిబండలోని షాగౌస్ కేఫ్, నయాపూల్ హోటల్ నయాబ్, సంతోష్‌నగర్ లక్కీ రెస్టారెంట్, దిల్?సుఖ్?నగర్ మెహఫిల్, మలక్‌పేట్ సొహైల్ రెస్టారెంట్‌లతో పాటు టోలిచౌకి, సంతోష్ నగర్‌లలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి వెజ్ హోటళ్లు, గుడిమల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ ధాబా, సిద్ధిఖ్ కబాబ్ సెంట్రల్ కిచెన్, టోలిచౌకి అల్సుబా, మాసబ్ ట్యాంక్ డైన్ హిల్, ఎంజేఆర్ రోడ్డులోని అక్షయ టిఫిన్స్, వెంకటేశ్వర హోటల్, రేతిబౌలిలోని అజీబో రాయల్ అరేబియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇవన్నీ తక్షణమే తమ కార్యకలాపాలను నిలిపివేయాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పారు.అలాగే, ఇంజిన్ బౌలిలోని ప్రతిష్టాత్మక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, శాలిబండ పిస్తా హౌస్, చార్మినార్‌లోని హోటల్ సబ్జీ, మండి ఎట్ 36 అరేబియన్ కిచెన్, సంతోష్‌నగర్ స్వీకార్ హోటల్, మాసబ్ ట్యాంక్ గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, టోలిచౌకి ఇంపీరియల్ మల్టీక్యూసిన్ రెస్టారెంట్, బజార్‌ఘాట్ తైబా బేకరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరారు.

కృష్ణానదిలో మల్లేశ్వరం ద్వీపం

మహబూబ్ నగర్, నవంబర్ 2, నల్లమల అటవీ అందాలు, కృష్ణానది పరవళ్లు, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనంతో ప్రత్యేక గుర్తింపు పొందిన కొల్లాపూర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాల్లో రూ.57.63 కోట్లతో పనులు చేపట్టారు. సోమశిల ఆలయంలో రూ.6 కోట్లతో వసతి, క్యాంటీన్, పిల్లల ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. మల్లేశ్వరం ద్వీపంలో రూ.47.44 కోట్లతో 30 కాటేజీలు, స్పా, వాచ్‌టవర్, బోటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. బోటింగ్ పనులు పూర్తికాగా, ఇతర పనులు వివిధ దశల్లో కొనసాగు తున్నాయి. చుట్టూ పచ్చని నల్లమల అటవీ ప్రాంతం.. చెంతనే పరవళ్లు తొక్కే కృష్ణానది.. ఒకేచోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం.. ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక వైభవం కలగలిసిన కొల్లాపూర్ ప్రాంతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల, పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం ప్రాంతాల్లో సుమారు రూ.57.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాయి. ఆర్నెల్లుగా కొనసాగుతున్న ఈ పనులు పూర్తయితే పర్యాటకులకు బస, బోటింగ్, వినోదం, ఆధ్యాత్మిక సందర్శన వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.కొల్లాపూర్ మండలంలోని సోమశిల శ్రీలలితా సోమేశ్వర ఆలయం ఈ ప్రాంతానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ఆలయంలోనే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు డార్మిటరీ గదులు, ప్రసాద పంపిణీ కేంద్రం, క్యాంటీన్, చిన్నపిల్లల కోసం ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయి. వీటితో కుటుంబ సమేతంగా వచ్చే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కలగనున్నాయి.మరోవైపు పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో ఉన్న ద్వీపాన్ని ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.47.44 కోట్లు మంజూరు చేసింది. ద్వీపం ప్రకృతి అందాలను ఆస్వాదించేలా 30 కాటేజీలు, స్పా ఏరియా, వాచ్‌టవర్, బోటింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. నదీ జలాల మధ్య ప్రకృతి ఒడిలో సేదతీరాలనుకునే పర్యాటకులకు ఈ ప్రాంతం ప్రత్యేక అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం ఐలాండ్ అభివృద్ధి పనులు సుమారు 30 శాతం పూర్తయ్యాయి. జూన్ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పర్యాటకశాఖ ఏఈఈ తెలిపారు.సోమశిలకు వచ్చే పర్యాటకులకు బోటింగ్ ప్రధాన ఆకర్షణగా ఉంది. కృష్ణానదిలో పడవ ప్రయాణం ద్వారా నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించే అవకాశం ఉండటంతో పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వీఐపీ పుష్కరఘాట్ వద్ద రూ.1.69 కోట్లతో బోటింగ్ సంబంధిత పనులను పూర్తి చేశారు. అదనంగా రూ.2.50 కోట్లతో బోటింగ్ షెడ్డు నిర్మించాల్సి ఉంది. ఘాట్ వద్ద పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పడవ ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతం పుష్కరఘాట్ అభివృద్ధి పనులు 40 శాతం పూర్తయ్యాయి.మొత్తంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన రూ.57.63 కోట్ల పర్యాటకాభివృద్ధి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం రూ.10.19 కోట్లు కేటాయించింది. సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాల్లో వివిధ పనులను దశలవారీగా చేపడుతున్నారు. ఇప్పటివరకు బోటింగ్ పనులు పూర్తికాగా.. ఆలయ అభివృద్ధి పనులు సగం, పుష్కరఘాట్ పనులు 40 శాతం, మల్లేశ్వరం ఐలాండ్ పనులు 30 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, నదీ విహారం, ద్వీప పర్యాటకం ఒకేచోట ఉండటం కొల్లాపూర్ ప్రత్యేకత. సోమశిల ఆలయ దర్శనంతో పాటు మల్లేశ్వరం ద్వీపంలో బస, బోటింగ్, నల్లమల ప్రకృతి అందాలను ఆస్వాదించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తయితే నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగానికి కొత్త ఊపు రావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కొల్లాపూర్ మరో ఆకర్షణీయమైన విహార గమ్యస్థానంగా మారనుంది.

ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?: రాంచందర్ రావు

కేరళలో కాంగ్రెస్ విజయాన్ని ప్రస్తావించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శ

అమిత్ షా హైదరాబాద్ పర్యటనతో ఆరోపణలకు సమాధానం ఇస్తారని వెల్లడి

అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా వచ్చే అవకాశం ఉందని అంచనా

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భాజపాదే అధికారమని ధీమా

హైదరాబాద్ ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.



చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం..

వారికంటే మేమే బెటర్ ట్రంప్

అమెరికా కూడా ఆ దేశాలపై గూఢచర్యం చేస్తున్నట్లు వెల్లడి

ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని వెల్లడి

ఇరాన్‌తో చర్చలకు ఎవరూ ముందుకు రావడం లేదని వ్యాఖ్య

యుద్ధం ముగిశాక చమురు

ధరలు భారీగా తగ్గుతాయని అంచనా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అమెరికాపై నిఘా పెట్టినట్లే తాము కూడా వాటిపై నిఘా పెడుతున్నామని చెప్పారు. పైగా, వాటి కంటే మెరుగ్గా గూఢచర్యం చేయగలమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుతోందని, చమురు ధరలు కూడా దిగివస్తున్నాయని పేర్కొన్నారు. అమెరికాపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయన్న ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. అయోవాలోని డుబుక్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. చైనా, రష్యా అమెరికాపై నిఘా పెడుతున్నాయని తనకు తెలుసని చెప్పారు. తాము కూడా ఆ దేశాలపై నిఘా ఉంచుతున్నామని, ఈ విషయంలో తమదే పైచేయి అని వ్యాఖ్యానించారు. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశానికి రాడార్లు, వైమానిక రక్షణ ఆయుధాలు లేవని అన్నారు. నాయకులు కూడా లేకుండా చేశామని వ్యాఖ్యానించారు. చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అధ్యక్ష



బాధ్యతలు చేపట్టేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ముగింపు దశకు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కాన్సస్‌లోని సలీనాలో జరిగిన మరో సభలో ట్రంప్ ఆర్థిక అంశాలపై మాట్లాడారు. గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం 1.7 శాతానికి తగ్గిందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధిక ధరల సమస్యను వారసత్వంగా పొందానని, తాను దానికి కారణం కాదని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించకుండా అడ్డుకున్నామని పేర్కొన్నారు. బరాక్ ఒబామా, బైడెన్ హయాంలతో పోలిస్తే ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. దేశ భద్రత, ప్రపంచ శాంతి కోసం ఇంధన ధరలు పెరగడం చిన్న మూల్యమేనని వ్యాఖ్యానించారు.

అమెరికాలో మంగళవారం మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది.

ఈ నేపథ్యంలో ట్రంప్ డుబుక్‌లో రెండు గంటలకు పైగా ప్రసంగించారు. అనంతరం సలీనాకు వెళ్లి చివరి ప్రచార సభలో పాల్గొన్నారు.

జనగామ రైల్వేస్టేషన్‌కు నయా లుక్..

రూ.25 కోట్లతో ఆధునిక హంగులు

వరంగల్, నవంబర్ 2, అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ.25 కోట్లతో జనగామ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు పూర్తయ్యాయి. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం, సాంస్కృతిక చిత్రాలు, విస్తరించిన ప్లాట్‌ఫాంలు, ఏసీ?నాన్ ఏసీ వెయిటింగ్ హాళ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు అందుబాటులోకి వచ్చాయి. అయితే స్టేషన్ ఆవరణలో కోతుల బెడద, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వినియోగంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.తెలంగాణలో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా జనగామ రైల్వేస్టేషన్‌ను అత్యాధునికంగా అభివృద్ధి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద సుమారు రూ.25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. సికింద్రాబాద్?కాజీపేట రైలుమార్గంలో కీలకంగా ఉన్న ఈ స్టేషన్ ఇప్పుడు ఆధునిక హంగులు, ఆకర్షణీయమైన నిర్మాణాలు, మెరుగైన ప్రయాణికుల సౌకర్యాలతో కొత్త శోభను సంతరించుకుంది. గతంలో సాధారణ రూపంలో కనిపించిన స్టేషన్ ప్రాంగణం ప్రస్తుతం విశాలమైన ప్రవేశ మార్గాలు, సుందరీకరణ, ఆధునిక వసతులతో ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు భవన గోడలపై స్థానిక సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక చిత్రాలు రూపొందించారు. ఆలయ గోపురాలను తలపించే నిర్మాణ శైలి స్టేషన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రాంగణంలో విశాలమైన రహదారులు, టైల్స్‌తో నిర్మించిన నడక మార్గాలు, పచ్చిక బయళ్లను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతో పాటు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచేలా సుందరీకరణ పనులు చేపట్టారు. దీంతో స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

రైళ్ల రాకపోకలు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్లాట్‌ఫాంలను విస్తరించి ఆధునికీకరించారు. రైళ్ల కోసం వేచి ఉండే ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ, నాన్-ఏసీ వెయిటింగ్ హాళ్లను ఆధునిక ఫర్నీచర్‌తో సిద్ధం చేశారు. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు సులభంగా వెళ్లేందుకు గతంలో ఉన్న పాత వంతెన స్థానంలో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు లిఫ్టులను అందుబాటులోకి తెచ్చారు.

వీటి ద్వారా ప్లాట్‌ఫాంల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయప్రయాణికులకు సమాచారాన్ని వేగంగా అందించేందుకు డిజిటల్ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకల వివరాలు స్పష్టంగా వినిపించేలా అనౌన్స్‌మెంట్ వ్యవస్థను మెరుగుపరిచారు. టికెట్ల కొనుగోలు కోసం ఆధునిక బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించారు. స్టేషన్ లోపలి ప్రాంతాలతో పాటు బయట కూడా సుందరీకరణ పనులు చేపట్టడంతో మొత్తం ప్రాంగణం కొత్త రూపును సంతరించుకుంది. గతంలో కనీస వసతుల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయితే స్టేషన్ ఆధునికీకరణతో పాటు కొన్ని సమస్యలను కూడా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించి ప్లాట్‌ఫాంల మధ్య వెళ్లేటప్పుడు కొంత ఇబ్బంది ఎదురవుతోందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా స్టేషన్ ఆవరణలో కోతుల సంచారం అధికంగా ఉండటంతో ప్రయాణికులు, వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోతుల బెడదను నివారించేందుకు రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మొత్తంగా రూ.25 కోట్లతో ఆధునికీకరించిన జనగామ రైల్వేస్టేషన్ ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు అందించే దిశగా ముందడుగు వేయగా.. మిగిలిన సమస్యల పరిష్కారంతో ప్రయాణ అనుభవం మరింత మెరుగుపడనుంది.

హిజ్రా హత్యకేసు నిందితుడు అరెస్టు

నిర్మల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో అర్ధరాత్రి సమయంలో జోగిని సుధాకర్ స్వామిని దారుణంగా హత్య చేసి, అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, వెండి, నగదు మరియు హరియర్ కారును అపహరించి మధ్యప్రదేశ్కు పారిపోతున్న నిందితుడిని నిర్మల్ జిల్లా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.

ఈ ఘటనకు సంబంధించి నిర్మల్ జిల్లా పోలీసులకు సమాచారం అందడంతో, రాత్రి విధుల్లో ఉన్న నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, సూర్యభాను, రఘు, శ్రీధర్లతో కలిసి సోన్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేపట్టారు.

పోలీసులను గమనించిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 1.4 కిలోల బంగారం, 3 కిలోల వెండి, రూ.9 లక్షల నగదు మరియు హరియర్ కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం యాదాద్రి జిల్లా పోలీసులకు అప్పగించారు. ఈ సాహసోపేతమైన చర్యలో పాల్గొని నిందితుడిని పట్టుకున్న నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి మరియు పోలీసు సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, అభినందించారు.

పత్తి రైతుని ఆదుకోండి

క్వింటాకి రూ 12,000-00 లు మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి డిమాండ్



హైద్రాబాద్ నవంబర్2: ;రైతు సంక్షేమం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం , రైతు గోస పట్టించుకోకుండా రైతులను నట్టేట ముంచుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈరోజు మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారు సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు .విత్తనాలు ఎరువులు పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయి . ఎల్నినో ప్రభావంతో వర్షాలు కురువక పత్తి పంట దిగుబడి గణనీయంగా పడిపోయింది . ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతు పెట్టిన పెట్టుబడికి గిట్టుబాటు కూడా కావడం లేదు కావున రాష్ట్ర ప్రభుత్వం పత్తికి క్వింటాలకు రూ12000-00 లు మద్దతు ధర ప్రకటించి, తేమ శాతం పేరుతో రైతులను వేధించకుండా రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతే దేశానికి వెన్నెముక అని మరిచి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని , రైతుని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది కావున వెంటనే రూ 12000-00 లు మద్దతు ధర ప్రకటించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ యకలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుమ్మడి అంజిరెడ్డి, శ్రీపతి రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి,కాటేపల్లి వెంకటేశం, ముత్యాల భిక్షపతి, వావిళ్ళ సత్తయ్య, నర్రి నరసింహ, కడ్తాల స్వామి, దుబ్బాక స్వామి, భగవంతు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అవగాహనతో... క్యాన్సర్ ను నిర్మూలించవచ్చు

ప్రొఫెసర్ లిల్లీ మేరి



హైదరాబాద్ నవంబర్2:: శరీరంలోని ఆరోగ్యవంతమైన కణాలు మార్పిడి చెందుతూ, అసాధారణంగా పెరిగిపోవడంతో క్యాన్సర్ మొదలవుతుంది. ఈ ప్రక్రియ జరగడానికి చాలా కాలం పడుతుంది. ఈ సమయంలో మన శరీరం పలు హెచ్చరికలు జారీ చేస్తుంది. అందులో కొన్ని కారణం లేకుండా బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, కారణం లేకుండా తరచుగా జ్వరం రావడం, విపరీతమైన అలసట, క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్న భాగంలో విపరీతమైన నొప్పి పదేపదే వస్తుంటుంది. చర్మ క్యాన్సర్ అయితే చర్మం నల్లగా మారటం, దురద, ఎర్రగా రావడం, పుట్టుమచ్చల పరిమాణాల్లో మార్పులు. జీర్ణాశయ క్యాన్సర్ అయితే జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుంది. కారణం లేకుండా నాలుకపై తెల్లటి ముచ్చలు వస్తాయి. దీర్ఘకాలంగా ఎడతెగని దగ్గు, గొంతు బొంగురు పోవడం వంటివి. ఎక్కువకాలం శరీరంపై పండ్లు ఉంటే నోటిలో తరచూ పుండ్లు వస్తుంటే, అకారణంగా ముక్కు, నోటి ద్వారా రక్తస్రావం జరుగుతుంటే, మలమూత్రములో రక్తం పడుతుంటే, రొమ్ములో ఎక్కడైనా నొప్పిలేని గడ్డలు ఉంటే, చంకలు, గజ్జల్లో గ్రంధులు వాపుగా ఉంటే ఇవి క్యాన్సర్ కు ముందస్తు హెచ్చరికలు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

ఈ జాగ్రత్తలు అవసరం

మన జీవనశైలిలో చేసుకునే చిన్న చిన్న మార్పుల ద్వారా పలు రకాల క్యాన్సర్లు రాకుండా నిరోధించవచ్చు, అవి ఏమిటంటే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 90% ఓరల్ క్యాన్సర్లు వస్తాయి. కాబట్టి పొగాకు, ధూమపానం, మద్యపానము మానివేయాలి. పంపుల్లో వచ్చే నీటిలో రకరకాల కార్సినోజెన్లు, హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసే రసాయనాలు ఉంటాయి. కాబట్టి అలాంటి నీటిని యధాతరంగా తాగకుండా కాచిచల్లార్చి వడపోసి తాగాలి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ను పలు రకాల ఇతర క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీళ్లు ఎక్కువగా తాగుతుంటే, యూరిన్లో పేరుకు పోయే క్యాన్సర్ కారక ఏజెంట్లను ఆ నీరు ఎప్పటికప్పుడు బయటకు తోసేస్తుంది. దీనివల్ల మూత్రకోస క్యాన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ పండ్లు, కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తింటూ, నిత్య వ్యాయామం చేసే వారికి క్యాన్సర్ ముప్పు చాలా తక్కువ. మైక్రో న్యూట్రీషియన్లు ఎక్కువగా ఉండే ఆకుపచ్చని కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ప్లాస్టిక్ విస్తర్లు, కప్పులు, ప్లేట్లలో వేడివేడి ఆహార పదార్థాలు పెట్టుకుని తినడం మానేయాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల జోలికి వెళ్లకపోవడం మంచిది. ఫ్రిజ్లో నిల్వ ఉంచిన ఆహారం తినవద్దని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

క్యాన్సర్ పై నాలుగు విధాల యుద్ధం

నాలుగు రకాల అస్త్రాలతో క్యాన్సర్ పై విజయం సాధించవచ్చని లిల్లీ మేరి చెప్తున్నారు. అది ఏమిటంటే టీకాలు, ముందు పరీక్షలు, జీవనశైలి మార్పులు, కీమో ప్రివెన్షన్. ఉదాహరణకు హ్యూమన్ పాపిలోమా వైరస్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చు. అలాగే ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించవచ్చు. జీవనశైలి మార్పులు అంటే పొగాకు వినియోగం, మద్యపానం, ధూమపానము వంటి క్యాన్సర్ కారక అలవాటులను మానుకోవటం. కీమో ప్రివెన్షన్ అంటే కొన్ని రకాల మందులను వాడటం ద్వారా క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడటం. ఒక్కసారి క్యాన్సర్ వచ్చి తగ్గిన వారికి కూడా వైద్యులు ఈ మందులు ఇస్తారు అని ప్రొఫెసర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ప్రజావాణిలో పిర్యాదు చేసిన ది సిటీజన్స్ కౌన్సిల్

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మణికొండ స్థానికులకు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ.యు కాలనీ నాగమ్మ దేవాలయం నుంచి వర్షపు నీటి పారుదల పేరున పైప్ లైన్ వేస్తున్నారు, కానీ వాస్తవానికి అధి భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ మాదిరిగా సరిపోతున్నధని ఇట్టి విధంగా కలుపడం సాంకేతికంగా చట్టరీత్యా విరుద్ధం కావున ది సిటీజన్స్ కౌన్సిల్ తరపున ప్రజావాణిలో పిర్యాదు చేయడం, తత్ఫ్వారా సంబంధిత అధికారులు ఈ విషయమై సానుకూలంగా స్పందించి ఒకటీ రెండు రోజుల్లో మున్సిపల్ చీఫ్ ఇంజనీర్నికి విషయ వివరణ కావిస్తామనీ తెలిపారు.

వాస్తవానికి ఓ.యూ కాలనీ నుండి అంబయన్స్ కోర్టు వరకూ వేసిన పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాదిరిగా ఉన్న మాట వాస్తవమేనని, అదికాస్త హ్యూడా కాలనీ, మణికొండ క్వార్టర్స్, ఎంప్లాయీస్ కాలనీ వద్ద ఉన్న పందెము వాగులో కలుపుతె వాగు నుండి వచ్చే దుర్వాసన భరించలేని విధంగా ఉంటు ఇరుప్రక్కల నివాసిత వయోజనులు, పిల్లలు, అనారోగ్యం పాలవుతారని అంతే కాకుండా లోతట్టు ప్రాంతాలైన హ్యూడా కాలనీ, మణికొండ క్వార్టర్స్, ఎంప్లాయీస్ కాలనీలే కాకుండా సాయి రామ్ కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, తిరుమల హిల్స్, వెంకటేశ్వర కాలనీ, ఈ.వి.వి కాలనీ తదితర ప్రాంతాలు ముంపునకు గురౌతావని, కావున ఇట్టి ప్రజా దుర్లభ కార్యక్రమాన్ని వెంటనే ఆపడం చేయాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నాము.

మహిళల అండాల అక్రమ వ్యాపారంపై సమగ్ర దర్యాప్తు జరపాలి!

ఓబీసీ జాతీయ మహిళ అధ్యక్షురాలు వాణి రెడ్డి డిమాండ్



హైద్రాబాద్ నవంబర్ 2 ;హైదరాబాద్లో మహిళల అండాల అక్రమ సేకరణ, విక్రయానికి సంబంధించిన దందా వెలుగులోకి రావడం పట్ల ఓబీసీ జాతీయ మహిళ అధ్యక్షురాలు వాణి రెడ్డి డిమాండ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఇతర రాష్ట్రాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు డబ్బు ఆశ చూపి హైదరాబాద్కు తీసుకువచ్చి, అండాల సేకరణకు ఉపయోగించుకున్నారనే ఆరోపణలు మహిళల ఆరోగ్యం, భద్రత, గౌరవానికి సంబంధించిన తీవ్రమైన అంశాలని అన్నారు.

సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ఇటువంటి ప్రక్రియలు నిర్వహించడం మహిళల ప్రాణాలకు ముప్పుగా మారవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి, మధ్యవర్తులు, సంబంధిత ఫెర్టిలిటీ కేంద్రాలు, ఇతరుల పాత్రను నిష్పక్షపాతంగా విచారించాలని డిమాండ్ చేశారు.

రక్షించిన మహిళలందరికీ అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స, మానసిక సహాయం అందించడంతోపాటు వారి వ్యక్తిగత వివరాలకు గోప్యత కల్పించాలని కోరారు.

దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వాణి రెడ్డి డిమాండ్ చేశారు.

మహిళల ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకొని వారి శరీరాన్ని వ్యాపార వస్తువుగా మార్చే అక్రమాలకు తావులేకుండా, రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వాణి రెడ్డి కోరారు.

జీడిమెట్లలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కేంద్రం ప్రారంబించిన గవర్నర్



హైద్రాబాద్ నవంబర్ 2;భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గీతం దేశభక్తిని, సేవా నిరతిని చాటుతుందని, ఈ గీతాన్ని రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో ఆలపించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సూచించారు. కుత్బుల్లా పూర్ పరిధిలోని జీడిమెట్లలో సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ' బాడెన్ పావెల్ స్మారక్ సభా ప్రాంగణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి శ మల్లుబట్టి విక్రమార్క తో పాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రెసిడెంట్, మరియు రాష్ట్ర ముఖ్య సలహాదారు ఎంస్ట్ర రాష్ట్ర చీఫ్ కమిషనర్ ధనకిశోర్ సార్ , రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ నవీన్ నికోలస్ సార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాల అభివృద్ధి శిలా పలకను ప్రాంబించారు కాగాది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యాలయ దోమలగూడ , హైద్రాబాద్ లో రినోవేషన్ డెవలప్మెంట్ కొరకు 2.5 కోట్లు రూపాయల ఆర్థిక సహాయం సింగరేణి సంస్థ ఈ నిధులను ఇవడానికి ముందుకు వచ్చింది.ఈ కార్యక్రమానికి



హైద్రాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలో నుండీ సుమారుగా 350 మంది బాల భటులు పాల్గొన్నారు,

జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య పర్యవేక్షణలో , డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, హిమాయత్ నగర్ శ్యాముల్ రాజ్ , ఉప విద్యాధికారి శంకరయ్య ,స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ హైద్రాబాద్ జిల్లా సెక్రటరీ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి విజయవంతంగా నిర్వహించడం జరిగిందీ.

4 వ తేదీన జరిగే సదర్ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సోదరులు కడలి రండి

శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ నేత రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

హైద్రాబాద్ నవంబర్ 2;హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 4న నిర్వహించనున్న సదర్ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సోదరులు హాజరు కావాలని శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ నేత

రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.సోమవారం ఆదర్శ్ నగర్ ఎల్ ఎల్ ఏ క్యాటర్స్ లు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ సదర్ ఉత్సవాలను

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 4 వ టిది ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు.



వచ్చే నెలలో పెళ్లి.. అంతలోనే మృత్యువు కబళించింది

ఎంతో ఇష్టపడి కొనుక్కున్న డ్రీమ్ వెహికిల్లోనే చివరి ప్రయాణం..

విశాఖపట్నం జీవితంలో కొత్త అధ్యాయానికి అడుగుపెట్టాల్సిన యువకుడిని మృత్యువు అర్ధాంతరంగా బలితీసుకుంది. వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.

నాతయ్యపాలెం ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి వెనుక ఉన్న చెరువులోకి ఓ థార్ వాహనం దూసుకెళ్లింది. అర్ధరాత్రి సమయంలో షీలానగర్లోని కొత్త ఫ్లాట్కు వెళ్తుండగా మలుపు వద్ద వాహనం అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మురళీనగర్కు చెందిన వరుణ్ (26) మృతి చెందాడు.

ఢిల్లీ గడ్డపై ఎంపీ రఘురాంరెడ్డి నిరసన గర్జన!

సీఈసీ రాజీనామా డిమాండ్‌తో ఇండియా కూటమి భారీ ర్యాలీ

తోటి ఎంపీలతో కలిసి రామ్‌లీలా మైదానానికి ప్రదర్శనగా తరలివెళ్లిన ఖమ్మం ఎంపీ



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం: ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా.. ఎన్నికల సంఘం తీరుపై నిరసన గళం వినిపించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఢిల్లీ వీధుల్లో సాగిన ఇండియా కూటమి పోరాటంలో భాగస్వాములయ్యారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిరసిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీలో తోటి ఎంపీలతో కలిసి పాల్గొన్నారు.

ఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో ఉన్న ఎంపీ క్వార్టర్స్ నుంచి బయలుదేరిన రఘురాంరెడ్డి.. ఇతర ఎంపీలతో కలిసి మింటో రోడ్--కనాట్ ప్లేస్ కూడలి మీదుగా రామ్‌లీలా మైదానానికి భారీ ప్రదర్శనగా తరలివెళ్లారు. ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల నేతలు, ఎంపీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, సీఈసీ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఓటర్ల జాబితాల సవరణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. అనంతరం రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని ఆర్యవైశ్యులకు కేటాయించాలి

బొడ్డు శ్రీధర్

AVOPA రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ స్థానాన్ని ఆర్యవైశ్యులకు కేటాయించాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి AVOPA ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా తరపున విజ్ఞప్తి చేస్తున్నాం

ఆర్యవైశ్యులంటే మనకు తక్షణమే గుర్తుకొచ్చేవి దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన, పరోపకారం, దానగుణం, సేవాభావం. ఈ విశిష్ట లక్షణాల కారణంగా ఆర్యవైశ్యులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉన్నాయి.

ఇటీవలి కాలంలో రాజకీయ రంగంలోనూ తమదైన పాత్ర పోషిస్తున్నారు. చిన్న కిరాణా దుకాణాల నుంచి పెద్ద పెద్ద వాణిజ్య సంస్థల వరకు వ్యాపార రంగంలో కీలకంగా ఉన్న ఆర్యవైశ్యులు సమాజంలోనూ, ప్రజాజీవితంలోనూ గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉన్నారు.

అయితే, ఇంతటి సామాజిక ప్రాధాన్యత కలిగిన ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం విచారకరం.

గత మూడు పర్యాయాలుగా 2014, 2018 మరియు 2023లో కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించలేదు,

కొత్తగా ఏర్పాటు చేసినటువంటి ఆర్యవైశ్య కార్పొరేషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు,

ఆర్యవైశ్యుల్లో కూడా ఎంతోమంది పేద విద్యార్థులు చదువు గురించి ఫీజుల గురించి చాలా సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నారు, ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందిస్తారు అనుకోని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఆర్యవైశ్యులు బలంగా కోరుకున్నారు ఆశించారు, దురదృష్టవశాత్తు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి కూడా ఇప్పటికీ ఒక పర్యాయం ముగిసింది, కానీ ఒక్క పేద విద్యార్థి కూడా ప్రభుత్వం నుంచి ఫీజు అందించలేకపోయారు.

గతం ఎంతో ఘన చరిత్ర అన్నట్టుగా దివంగత శ్రీ కొణిజేటి రోశయ్య గారి తదనంతరం కాంగ్రెస్ పార్టీ ఎక్కడ కూడా ఆర్యవైశ్యులకు అవకాశాలు కల్పించలేదు.

కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పెద్దలు ఆలోచించి మా యొక్క ఆర్యవైశ్యులకు ఇప్పుడైనా గవర్నర్ కోటాలో ఖాళీ అవుతున్నటువంటి ఎమ్మెల్సీ స్థానానికి మా ఆర్యవైశ్యులను ఎంపిక చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాం.

అయ్యా ముఖ్యమంత్రి మాది ఇంకొక చిన్న విన్నపం మా ఆర్యవైశ్యులను గుర్తించి మా సమాజాన్ని గుర్తించి మా సంఘాలను గుర్తించి మా సంఘము సమాజానికి చేస్తున్నటువంటి సేవలను నిదర్శనంగా చేసుకుంటూ మా ఆర్యవైశ్య మహిళలకు ఈ ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని బలంగా కోరుకుంటున్నాం.

20 వ వార్డ్ స్మశానవటికలో నూతన బోర్ పంపు ఏర్పాటు

కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో భూమి పూజ

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం : 20 వ వార్డ్ శాంతినగర్ స్మశాన వాటికలో దహన సంస్కార కార్యక్రమాల సమయంలో నీటి సౌకర్యం లేక పరిసర ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఈ విషయాన్నీ వార్డ్ నాయకులు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి విషయాన్నీ మిన్సిపల్ చైర్పర్సన్ కాపా చంద్రకళ కి మున్సిపల్ కమీషనర్ కి మున్సిపల్ ఏఈ కి అందరికి తెలియజేయటం జరిగింది.వారు కూడా వెంటనే స్పందించి బోర్ పంపు ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ డిసిసి హెల్త్ సెల్ చైర్మన్ కాపా మురళీకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ ప్రజలకొరకు ఏర్పాటు చేస్తున్న ఈ బోర్ పంపు వారి స్మశాన వాటికలో నిర్వహించుకునే కార్యక్రమాలకు మరియు చుట్టుపక్కల వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులకు, కూలీలకు త్రాగునీటి అవసరాలు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, నాయకులు చైర్పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, 7 వ వార్డ్ కౌన్సిలర్ పణితి సైదులు,రత్నాకర్,ఉప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల్ల హరినాద్, ఎదునూరి సీతారాములు,మాజీ కౌన్సిలర్ లక్ష్మి బాయి,రాజారావు, వార్డ్ నాయకులు వంకాడోత్ బిక్యా, పువ్వాళ్ల రాము రహీం(పండు), నాగేశ్వరరావు,సలీం దర్గయ్య,రాము, బాలమ్మ నాగమణి నసీమా,ఉపేందర్ రవి,బాబు నాగరాజు ముస్తఫా, సాయి,తంబి, గోపి పృథ్వి,తదితరులలు పాల్గొన్నారు

డిసెంబర్ నెలలో వెటరన్ జర్నలిస్టు అసోసియేషన్ ద్విదశాబ్ది ఉత్సవాలు

వెటరన్ జర్నలిస్టు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్ణయం



హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్ : వచ్చే డిసెంబర్ నెలలో వెటరన్ జర్నలిస్టు అసోసియేషన్ ద్విదశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని అసోసియేషన్ నిర్ణయించింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ అధ్యక్షుడు దాసు కేశవరావు, ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అసోసియేషన్ సర్వసభ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది ద్విదశాబ్ది ఉత్సవాలు నిర్వాహనకు పలు కమిటీలను ఏర్పాటు చేయాలని, సీనియర్ పాత్రికేయల వ్యాసాలతో ప్రత్యేక సంచిక వెలువరించాలని, ఇందుకు అయ్యే ఖర్చులను ప్రకటనల రూపంలో, చెందాల రూపంలో, స్పాన్సర్ల ద్వారా సేకరించాలని సమావేశం నిర్ణయించింది.వెటరన్ జర్నలిస్టులకు పింఛన్లు ఇచ్చే అంశంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించాలని సమావేశం ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు టి.ఉడయవర్లు,వసంత లక్ష్మి, వీర మల్లయ్య, ఎస్.వి. కృష్ణమోహన్, శంకర్ నారాయణ, రాజేశ్వరి, ఫాజిల్, హేమ సుందర్, లక్ష్మణరావు తదితరులు హాజరయ్యారు.

కార్మికుల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

208 పడకల ఆక్యుపెన్సీ ప్రకారమే కొనసాగించాలి

డీసీహెచ్ఎస్ శ్రీధర్‌కు సీఐటీయూ నాయకుల వినతి

జహీరాబాద్, నవంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను తగ్గించడం, వారిని విధుల నుంచి తొలగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గతంలో నిర్ణయించిన 208 పడకల ఆక్యుపెన్సీ ప్రకారమే కార్మికులను కొనసాగించాలని కోరారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు ఆసుపత్రికి వచ్చిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను తగ్గించడం వల్ల వారికి ఉపాధి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.



గతంలో నిర్ణయించిన 208 పడకల ఆక్యుపెన్సీ ప్రాతిపదికన కార్మికులను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల తొలగింపు నిర్ణయాన్ని పునఃపరిశీలించి, వారికి న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. దీనిపై స్పందించిన డీసీహెచ్ఎస్ శ్రీధర్ ఈ విషయాన్ని పై అధికారులతో చర్చిస్తానని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.

ఈ పోలింగ్ కేంద్రం దగ్గర ఉద్రిక్తత

అనంతపురం రీ-పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. 30వ డివిజన్ 3వ పోలింగ్ బూత్‌లో రీ-పోలింగ్ జరిగింది. ఆదివారం టీడీపీ కూటమి నేతలు రిగ్గింగ్ చేయడం తో అధికారులు మళ్లీ పోలింగ్ నిర్వహించారు. ఈ సారి బీజేపి నేతలు దొంగ ఓట్లు, సైక్లింగ్ కు అనుమతించాలని బెదిరింపులు చేసారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ తరగతులు



జహీరాబాద్, నవంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కెరీర్ గైడెన్స్ ఇంపాక్ట్ ట్రైనర్, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల లెక్చరర్ పట్లోళ్ల సంగీత పాటిల్ సూచించారు. మంగళవారం రాయికోడు మండలం అల్లాపూర్‌లోని తెలంగాణ గురుకుల మహిళల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మోటివేషన్ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ సమయాన్ని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. గడిచిన సమయం తిరిగి రాదని, ప్రతి పనిని నిర్దీత సమయంలో పూర్తి చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు ఇష్టంతో, పట్టుదలతో ప్రయత్నించాలని చెప్పారు. సెల్‌ఫోన్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని, నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులతో ఆరోగ్యకరమైన పోటీ పడుతూ విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దత్తు రాణి, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. శాంతకుమార్, ఉప ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



అందోల్ లో గ్రామస్తుల ధర్నా
బస్టాండులో బస్సు ఆపకపోవడంతో రోడ్ ఎక్కిన గ్రామస్తులు





అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 02 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా పేరుకే అందోల్ నియోజకవర్గ కేంద్రశీ, కానీ ఇక్కడి బస్టాండ్లో ఆర్టీసీ బస్సులునిలపకపోవడంతో ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ నాందేడ్-అఖోలా ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు, “ఆర్ ఎం డౌన్ డౌన్ “అంటూ నినాదాలు చేయడంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.''నిత్యంనరకయాతన'' అందోల్ గ్రామం నుండి నిత్యం వందలాది మంది ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు తమ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు, అయితే, బస్టాండ్కు వచ్చి బస్సు ఎక్కి వెళ్లామంటే కనీసం ఒక్క బస్సు కూడా ఆపడం లేదని ప్రయాణికులు వాపోయారు. ఒకవేళ బస్సు ఆపినా, ఎక్కడానికి కనీసం సీట్లు దొరకని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు, నిత్యం పనికి వెళ్తేనే పూట గడిచే పేద కార్మికులు, బస్సులు ఆపకపోవడంతో పనులకు వెళ్లలేక సగం దారిలోనే వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు,”అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు బస్సులు ఆపడం లేదంటూ సంగారెడ్డి డిపో మేనేజర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ప్రజలు మండిపడ్డారు, అధికారుల ఉదాసీన వైఖరి వల్లే ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు,మంత్రి దామోదర రాజనర్సింహా, జోక్యం చేసుకోవాలి, అందోల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా, తక్షణమే స్పందించి, సంగారెడ్డి డిపో అధికారులతో మాట్లాడి బస్టాండ్ వద్ద ప్రతి బస్సు ఆగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులుకోరారు.అన్నినియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వాలు బస్సు డిపోలను ఏర్పాటు చేశాయని, కానీ అందోల్లో మాత్రం ఇప్పటికీ డిపో లేదని గుర్తుచేశారు. ప్రయాణం సులువుగా సాగేలా అందోల్ లో బస్ డిపోను ఏర్పాటులిఅందోల్ లో గ్రామస్తుల ధర్నాలి

బస్టాండులో బస్సు ఆపకపోవడంతో రోడ్ ఎక్కిన గ్రామస్తులు

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 02 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా పేరుకే అందోల్ నియోజకవర్గ కేంద్రశీ, కానీ ఇక్కడి బస్టాండ్లో ఆర్టీసీ బస్సులునిలపకపోవడంతో ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ నాందేడ్-అఖోలా ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు, “ఆర్ ఎం డౌన్ డౌన్ “అంటూ నినాదాలు చేయడంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.''నిత్యంనరకయాతన'' అందోల్ గ్రామం నుండి నిత్యం వందలాది మంది ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు తమ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు, అయితే, బస్టాండ్కు వచ్చి బస్సు ఎక్కి వెళ్లామంటే కనీసం ఒక్క బస్సు కూడా ఆపడం లేదని ప్రయాణికులు వాపోయారు. ఒకవేళ బస్సు ఆపినా, ఎక్కడానికి కనీసం సీట్లు దొరకని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు, నిత్యం పనికి వెళ్తేనే పూట గడిచే పేద కార్మికులు, బస్సులు ఆపకపోవడంతో పనులకు వెళ్లలేక సగం దారిలోనే వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు,”అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు బస్సులు ఆపడం లేదంటూ సంగారెడ్డి డిపో మేనేజర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ప్రజలు మండిపడ్డారు, అధికారుల ఉదాసీన వైఖరి వల్లే ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు,మంత్రి దామోదర రాజనర్సింహా, జోక్యం చేసుకోవాలి, అందోల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా, తక్షణమే స్పందించి, సంగారెడ్డి డిపో అధికారులతో మాట్లాడి బస్టాండ్ వద్ద ప్రతి బస్సు ఆగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులుకోరారు.అన్నినియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వాలు బస్సు డిపోలను ఏర్పాటు చేశాయని, కానీ అందోల్లో మాత్రం ఇప్పటికీ డిపో లేదని గుర్తుచేశారు. ప్రయాణం సులువుగా సాగేలా అందోల్ లో బస్ డిపోను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా ప్రజారోగ్యానికి మంత్రి దామోదర రాజనర్సింహ,మరో కీలక ముందడుగు,తెలంగాణలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, కీలక నిర్ణయం దిశగా అడుగులువేస్తున్నారు. రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో రెండేళ్లలో (ఎంఆర్ఐ) సేవలు అందు బాటులోకి తీ ఒ క్ ు ం ా ఎ ా ల ఎ లక్ష్యం(ఎంఆర్ఐ)సేవలనిర్వహణలోఎదురవుత ున్న, సాంకేతిక సమస్యలు, నిర్వహణ భారానికి పరిష్కారంగా (పి పి పి) విధానం పరిశీలన.పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక .ప్రైవేట్ భాగస్వామ్యం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులకు,వైద్యుల రిఫరల్పై వచ్చే రోగులకు (ఎంఆర్ఐ) పరీక్షలు పూర్తిగా ఉచితం,ప్రభుత్వంపై నిర్వహణ వ్యయాన్ని సుమారు20% తగ్గించే అవకాశంజిల్లా కేంద్రాల్లోనూ అత్యాధునిక వైద్య నిర్ధారణ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం.ప్రైవేట్ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం తగ్గించి పేదమధ్యతరగతిప్రజలకు ప్రభుత్వఆసుపత్రుల్లోనేమెరుగైనవైద్య నిర్ధారణ సేవలు అందించాలన్నదే లక్ష్యం,ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యతగా వైద్యరంగంలో, సంస్కరణల దిశగా మంత్రి దామోదర రాజనర్సింహ, కార్యాచరణ....

ప్రజల ఆరోగ్య పరిరక్షణే సహన సంస్థ లక్ష్యం
అంసానిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

కొల్చారం, నవంబర్ 02 (ప్రజాబలం): ప్రతినిధిప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాలల హక్కులను కాపాడుతూ, బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా సహన సంస్థ పనిచేస్తోందని సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా కొల్చారం మండలంలోని అంసానిపల్లి గ్రామంలో సహన సంస్థ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గీత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు జలుబు, దగ్గు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలకు సంబంధించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గీత రమేష్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు సేవలందిస్తున్న సహన సంస్థ



ప్రతినిధులకు, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు, అన్ని గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మికుల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫణీందర్ కుమార్, గ్రామ సర్పంచ్ గీత రమేష్ , వార్డు సభ్యులు, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రీతం కుమార్ రెడ్డి, డాక్టర్ శివ సాత్విక, నర్సింగ్ సిబ్బంది పావని, నందిని, ఫాతిమా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నాగప్ప, మేనేజర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట నూతన ఎస్సైగా బాధ్యతలు
స్వీకరించిన ఎస్ఐ మధుకర్



ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02 మంగపేట ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సెకండ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ మొదటి ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై సూరి వేరే ప్రాంతానికి బదిలీ కావడంతో సెకండ్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న. మధుకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు దీనితో ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించిన మంగపేట నూతన ఎస్సై మధుకర్ దీనితో వంగపేట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు

తుమ్మలపల్లి దాసు కుమారుని ఎంగేజ్మెంట్
కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం తుమ్మలపల్లి దాసు కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులు గా కాబోయే జంటును ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు పెద్దలు పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్, మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు నాయబ్ గౌడ్, తుమ్మలపల్లి సర్పంచ్ రాజు,మాజీ డైరెక్టర్ యాదయ్య, పట్లూర్ ప్రెసిడెంట్ జి అశోక్, మండల నాయకులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మా కుటుంబ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను అని మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి దాసు తెలిపాడు

ప్రజావాణిలో అందిన అర్జీలను పరిశీలించి,
త్వరితగతిన పరిష్కరించాలి
జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 20 అర్జీలు అందాయి.





వీటిలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 11 అర్జీలు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి.

మొబైల్ యాప్ ద్వారా రైతులకు స్వీయ నమోదు సౌకర్యం.
ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి.
జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి.

ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02 **ములుగు**సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రిస్టాక్--ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటుపై జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ ఐడీ పొందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఫార్మర్ ఐడీ వివిధ శాఖల సేవలను పొందేందుకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు తమ నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.

స్వీయ నమోదు విధానానికి సంబంధించిన వీడియోను వివిధ శాఖల అధికారులు, రైతుల



సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి లేదా మీసేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా రైతులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా స్వీయ వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా పంచుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని ప్రతి రైతుకు సమాచారం చేరవేసి, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులు పెరిగేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడు గొల్ల మహేష్ మరణించారు,ఆ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఆకులపద్మ సంజీవరెడ్డి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు 10,000 పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, వారితో పాటు గ్రామ పెద్దలు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ చెరువు లోని దోమల నివారణ చర్యలు..



కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 02: కూకట్పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఉన్నటువంటి చెరువులలో అనగా భాగ్యనగర్ వార్డు ఆల్విన్ కాలనీ వార్డు లోని ఎల్లమ్మ చెరువు పరికి చెరువు లోని దోమల నివారణ లో భాగంగా డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాలతో కుకట్పల్లి జోన్ సీనియర్ ఎశీటమాలజిస్టు డాక్టర్ నగేష్ నాయక్ సూచనలతో వార్డు ఎంటమాలాజీ సూపర్వైజర్ డి. నరసింహులు సిబ్బందితో కలిసి ఎల్లమ్మ చెరువు పరికిచెరువు లోని దోమల నివారణ కోసం దోమల గుడ్లు దోమల పిల్లలు అనగా (దోమల లార్వాలు) చనిపోవడానికి చెరువులలోని అంచులలో ఎం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ వెయ్యడం జరిగినది ఈ పద్ధతి కూడా దోమల నివారణలో ఒక భాగం అని వార్డ్ సూపర్వైజర్ తెలియజేశారు అదేవిధంగా పరికిచెరువు చుట్టుపక్కల పరిసరాలలోని అనగా ఎల్లమ్మ బండ, కేటీఆర్ కాలనీలోని భాగ్యనగర్ కాలనీ లోని దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగినది నీటి నిల్వలను తనిఖీ చేయడం జరిగినది మన ఇంటి పరిసరాలలోని ఇంటి లోపట గాని ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు మీరు ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి వాటి సంతానం ఉత్పత్తి చేసే ఆస్కారము ఉన్నది కాబట్టి మన ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలియజేశారు నీటి నిల్వలు అనగా పూల కుండీలు, టైర్లు, వాడి పడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ వాటర్ గ్లాసులు, చట్నీ నూరే రోలు ,కూలర్లు, నల్ల గుంతలు, బిల్డింగ్ పైన ఉండే ప్లాస్టిక్ సెంటెక్స్,మన ఇంట్లో ఉండే రిఫ్రిజిరేటర్ బ్యాక్ సైడ్ ఉండే తెల్ల డబ్బా ను ,ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి మనకు పనికిరాని వస్తువులను జిహెచ్ఎంసి చెత్త బండిలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వవలెను ప్లాస్టిక్ కవర్లు గాని ప్లాస్టిక్ వస్తువులు గాని చెరువులలో గాని నాలాలో గాని వెయ్యరాదు ప్రజలందరూ కూడా నీటి నిలువలపై మూతలు ఎల్లప్పుడూ ఉంచవలెను తెలియజేశారు దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ ఫీవర్, చికెన్

ప్రజలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం
స్థానిక తహసిల్దార్ తోట రవీందర్



ములుగు జిల్లాప్రజాబలం ప్రతినిధి నవంబర్ 02 మంగపేట తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశానుసారం, జిల్లా పార్టీ అధ్యక్షులు సూచన మేరకు, మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఉపదేశంతో

సోమవారం మంగపేట మండల కేంద్రంలోని డీఆర్ సేల్స్ డిపో వద్ద ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) తోట రవీందర్ అధికారుల సమక్షంలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రజా సంక్షేమం,ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో వాటిని ప్రజల గడపగడపకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, డాక్టర్ శ్రీనివాస్,ప్రసాద్,చాద శేఖర్ కార్యకర్తలు,సంబంధిత అధికారులు, రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

20 వ వార్డ్ స్మశానవటికలో నూతన బోర్ పంపు ఏర్పాటు
కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో భూమి పూజ



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం :20 వ వార్డ్ శాంతినగర్ స్మశాన వాటికలో దహన సంస్కార కార్యక్రమాల సమయంలో నీటి సౌకర్యం లేక పరిసర ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఈ విషయాన్నీ వార్డ్ నాయకులు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి విషయాన్నీ మిన్సిపల్ చైర్పర్సన్ కాపా చంద్రకళ కి మున్సిపల్ కమీషనర్ కి మున్సిపల్ ఏఈ కి అందరికి తెలియజేయటం జరిగింది.వారు కూడా వెంటనే స్పందించి బోర్ పంపు ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ డిసిసి హెల్త్ సెల్ చైర్మన్ కాపా మురళీకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ ప్రజలకొరకు ఏర్పాటు చేస్తున్న ఈ బోర్ పంపు వారి స్మశాన వాటికలో నిర్వహించుకునే కార్యక్రమాలకు మరియు చుట్టుపక్కల వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులకు, కూలీలకు త్రాగునీటి అవసరాలు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, నాయకులు ఛైర్పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, 7 వ వార్డ్ కౌన్సిలర్ పణితి సైదులు,రత్నాకర్,ఉప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల్ల హరినాద్, ఎదునూరి సీతారాములు,మాజీ కౌన్సిలర్ లక్ష్మి బాయి,రాజారావు, వార్డ్ నాయకులు పంకాడోత్ బిక్యా, పువ్వాళ్ళ రాము రహీం(పండు), నాగేశ్వరరావు,సలీం దర్గయ్య,రాము, బాలమ్మ నాగమణి నసీమా,ఉపేందర్ రవి,బాబు నాగరాజు ముస్తఫా, సాయి,తంబి, గోపి పృథ్వి,తదితరులలు పాల్గొన్నారు

మర్పల్లి నేడే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు సమీక్ష సమావేశంలో పాల్గొంటున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 2(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం నేడే మర్పల్లి మండలానికి10:00 గంటలకు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేదా "మెతుకు ఆనంద్ మర్పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీఓటర్ నమోదు కార్యక్రమంపైసమీక్ష సమావేశంలో పాల్గొంటున్నారు అని మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారుకావున మండల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తాజా మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు అందరు ఈ సమావేశానికి రావాల్సిందిగా మాజీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

పట్లూర్ ఉపాధి హామీ పని పరిశీలిస్తున్న మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో ఉపాధి హామీ పని పరిశీలిస్తున్న మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి ఉపాధి హామీ పనులు చేసేవారు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణం చొప్పున పని చేసి పనికి సరిపడు డబ్బులు తీసుకోవాలని తెలిపారు అలాగే పని ప్రదేశంలో ముందు వెనుక గమనిస్తూ జాగ్రత్తగా పని ప్రారంభించాలి అలసట లేకుండా పని చేసుకోవాలి పని పూర్తి అయిన వెంటనే తమ తమ గృహాలకు సురక్షితంగా వెళ్లాలని సూచనలు సలహాలు తెలిపారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పని వారు మర్పల్లి ఏపీఓ అంజిరెడ్డి పాల్గొన్నారు

రైలు బ్రిడ్జ్ డిమాండ్ చేస్తూ ఫుట్‌ఓవర్ బంద్

మేడ్చల్ రైల్వే వంతెన కోసం ఫుట్‌కేసర్ బంద్ జరిగింది. రైల్వే వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రజలు బంద్ నిర్వహించారు. బంద్‌కు మద్దతుగా దుకాణాలు మూసివేసారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. 18 ఏళ్లుగా పోరాడుతున్నా పరిష్కారం లేదని స్థానికులు ఆరోపించారు. వెంటనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసారు.

మద్యం మత్తులో ఉన్మాదం
ఐదేళ్ల కొడుకును గొంతు నులిమి చంపిన తండ్రి

హైదరాబాద్ బోరబండ శిల్పినగర్‌లో దారుణం జరిగింది. మద్యం మత్తులో తండ్రి విద్యాసాగర్ (36) ఐదేళ్ల కుమారుడు విజయ్ గొంతు నులిమి హత్య చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఘటన జరగగా క్యాటరింగ్ పనికి వెళ్లిన తల్లి దుర్గ సోమవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూడగా బాలుడు అప్పటికే మృతి చెందాడు. ?? పొరుగున వున్న స్తానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు సమాచారం అందగానే నిందితుడు విద్యాసాగర్ పరారైయాడు.

Telangana Newspapers Association (JAC)

ENROLL YOUR VOTE

Important Dates - Graduate MLC Election

Eligibility:
Graduates who completed their degree on or before **November 2023** are eligible to register as Graduate MLC voters.

Voter Registration Begins:
September 28, 2026

Last Date for Voter Registration:
November 6, 2026

Previous (MLC) Voters also Enroll Your Vote

An Appeal to All Telangana Newspaper Publishers, Editors, Journalists, and Their Family Members

All newspaper publishers, editors, journalists, and their family members in Telangana who completed their graduation on or before November 2023 are requested to enroll in the MLC Voter List.

Nalgonda - Warangal - Khammam

Hyderabad - Rangareddy - Mahaboobnagar





Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com